కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ గురువారం 29 మే 2025
సంపుటి: 15, సంచిక: 52, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## సముద్రంలో కలిసే నీటిని వాడుకుంటే తప్పేంటి

చివరి రాష్ట్రం కావడంతోనే వాడుకోవాలని నిర్ణయం

బకచర్లపై బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం

నదుల అనుసంధానంతో తెలంగాణకు కూడా మేలు

కడప మహానాడు వేదికపై చంద్రబాబు వ్యాఖ్యలు



2

## హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం



2లో..

# కులంతో కాదు... ప్రతిభతోనే భవిష్యత్తు

## నేను ప్రజల మనిషిని అందరికీ అందుబాటులో ఉంటున్నాను

యువత జీవితాలతో, దశాబ్ద కాలం ఆడుకున్న బీఆర్ఎస్

ఉద్యోగాల కోసం లక్షల్లో ఎదురు చూస్తున్న యువత

చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం

బీఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడికక్కడ నిలదీయండి

చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారు

ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్



హైదరాబాద్ మే 28 (నిఘా న్యూస్)

గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని ఈ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువత సంఖ్య ..మిగతా 2లో



## పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండాలి

వరి తదితర పంటలకు మద్దతు ధరల పెంపు

బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి

అభివృద్ధికి ఆమోదం.. కేంద్ర మంత్రివర్గ తీర్మానం

న్యూఢిల్లీ మే28 (నిఘా న్యూస్)

కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులకు శుభవార్త చెప్పింది. వరి మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌కు వరి మద్దతు ధరను 69 రూపాయలకు పెంచింది. తాజా పెంపుతో క్వింటా వరి మద్దతు ధర 2,369 రూపాయలకు చేరింది. కేంద్రం మద్దతు ధర కోసం 2.70 లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది. అంతేకాదు. రైతులకు వడ్డీ రాయితీ కింద 15,642 కోట్ల రూపాయలు కేటాయించింది. పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండేలా నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. 2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడిరచారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు- ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. రైతులకు ..మిగతా 2లో

## టీడీపీలో మారుతున్న తరం... వేగవంతమైన నిర్ణయాలు

టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

మహానాడు వేదికగా ఏకగ్రీవ ఎన్నిక

బాబుకు మద్దతుగా పలువురు నామినేషన్లు

మూడు దశాబ్దాలుగా

ఎన్నికవుతూ వస్తున్న చంద్రబాబు

శక్తి ఉన్నంత వరకు ప్రజల కోసం

పనిచేస్తానని బాబు హామీ



కడప మే28 (నిఘా న్యూస్)

తెదేపా జాతీయ అధ్యక్షుడిగా మరోసారి చంద్రబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు మహానాడు వేదికగా పార్టీ ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య ప్రకటించారు. అనంతరం ఆయన అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీనేతలు చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. 1995లో మొదటి సారిగా చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టారు. గత 30 ఏళ్లుగా అధ్యక్ష బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తెదేపాలో ప్రతి రెండేళ్ల కోసారి అధ్యక్షుడి ఎన్నిక జరుగుతుంది. టీ-డీపీ నాయకులంతా ఆయన్ను ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 1995లో చంద్రబాబు తొలిసారి తెలుగుదేశం పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ..మిగతా 2లో



## యువగళం పాదయాత్రపై పుస్తకం

2

మహానాడు వేదికపై ఆవిష్కరించిన చంద్రబాబు



## మూసి కబ్జాలకు... పెద్ద కథ ఉందయ్యా!

చర్చనీయాంశమైన

అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి వ్యాఖ్యలు

హైడ్రా పేరుతో మూసీ బఫర్ జోన్ స్థలాల కబ్జాకు యత్నం

రాత్రికి రాత్రి లారీల్లో మట్టి తీసుకు వచ్చి డంపింగ్

పట్టపగలే జేసీబీలతో బఫర్ జోన్ స్థలాలను చదును

కోట్లాది రూపాయల విలువైన స్థలాలు కబ్జారాయుళ్ల పాలు

అంబర్ పేట మే 28(నిఘా న్యూస్)

హైడ్రాను బూచిగా చూపి అంబర్‌పేట మండల పరిధి లోని అలీ కేఫ్ నుంచి నాగోలు వెళ్లే కొత్త రోడ్డు పరిసరాల్లోని మూసీ బఫర్ జోన్ లో కోట్లాది విలువైన ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసేందుకు కొందరు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎవరికి అనుమానం రాకుండా అర్ధరాత్రుళ్లు నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి కబ్జారాయుళ్ళు మట్టిని తీసుకొచ్చి ఇక్కడ డంపు చేస్తు న్నారు. ఉదయం వేళల్లో జేబీసీలతో స్థలాలను చదును చేస్తూ ప్లాట్లుగా చేసి గుట్టుచప్పుడు కాకుండా విక్రయించే ప్రయ త్నాలకు పూనుకుంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే సదరు ..మిగతా 2లో

## తమిళంలో నుంచే కన్నడ పుట్టింది



కమల్ హాసన్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కన్నడిగులు

కమల్‌కు కన్నడ చరిత్ర తెలియదని సీఎం సిద్ధరామయ్య విసుర్లు

బెంగళూరు మే 28(నిఘా న్యూస్)

తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ ప్రముఖ నటుడు కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి. తాను నటించిన థగ్‌లైఫ్ సినిమా ఆడియో విడుదల ..మిగతా 2లో

## రాజ్యసభకు కమల్ హాసన్

ఎంఎన్ఎం-డీఎంకే అధికారిక ప్రకటన

## జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన

పార్లమెంటు సమావేశాల్లో తీర్మానం ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధం



2

## మహానాడు ఓ డ్రామా కంపెనీ

ఎవరి ఇంటికైనా వెళ్లి హామీల గురించి అడుగుదాం పదండి

సత్తా అంటే జగన్‌ను తిట్టడం కాదు సూపర్ సిక్స్ హామీల అమలు

మహానాడుపై జగన్ సూటి ప్రశ్న



అమరావతి మే28 (నిఘా న్యూస్)

కడప వేదికగా టీడీపీ మహానాడు జరుగు తోన్న వేళ. ఆ పసుపు పండుగపై వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు.. మహానాడు పెద్ద డ్రామాగా అభివర్ణించిన ఆయన, దమ్మంటే కడపలో మహానాడు పెట్టడం కాదు.రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్లు ధైర్యంగా చెప్పుకో గలరా..అని ప్రశ్నించారు. టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు ..మిగతా 2లో

## బీజేపీ నేతలకు కిషన్ రెడ్డి వార్నింగ్

పార్టీ లైన్ దాటి ఇష్టారాజ్యంగా ప్రెస్ మీట్‌లు పెడితే సహించేది లేదు

వ్యక్తిగత ఎజెండాతో పని చేసే వారిపై చర్యలు తప్పవు

2

# సముద్రంలో కలిసే నీటిని వాడుకుంటే తప్పేంటి

కడప మే 28 (నిఘా న్యూస్)

వృధాగా సముద్రంలో కలిసిపోతున్న గోదావరి జలాలను వాడుకుంటే వచ్చే నష్టమేంటని సీఎం చంద్రబాబు అన్నారు. వృధా జలాలను వినియోగంలోకి తేవాలన్న లక్ష్యం మేరకు బనకచర్ల ప్రతిపాదనలు చేశామని, అయితే దీనిపై బీఆర్ఎస్ పార్టీ రాద్ధాంతం చేస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకగ్రీవంగా మరోసారి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మహానాడులో ఆయన మాట్లాడుతూ ఏపీలో గంజాయిని పూర్తిగా నియంత్రిస్తామన్నారు. శాంతిభద్రతలను ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని సూచించారు. తప్పు చేసినవారి పట్ల చండశాసనుడిలా ఉంటానని చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమకు ద్రోహం చేసిన పార్టీ వైసీపీ అని ఫైర్ అయ్యారు. రాయలసీమను ఎడారి కానివ్వమని, రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చంద్రబాబు వ్యాఖ్యానించారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. అలాగే, 2027 డిసెంబర్ నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు తెలిపారు.బనకచర్ల వరకు నీరు తేవాలన్నదే తమ లక్ష్యమన్నారు. నదుల అనుసంధానం పూర్తి చేస్తామని, నదీ జలాల వినియోగంలో ఏపీ చివరి రాష్ట్రమని, నదుల అనుసంధానంతో తెలంగాణకూ లాభమేనని చంద్రబాబు వివరించారు. ఈ అంశంలో బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. బనకచర్లతో తెలంగాణకు ఎలాంటి నష్టం జరగదని, సముద్రంలోకి పోయే నీటిని వాడుకుంటే తప్పేంటని చంద్రబాబు ప్రశ్నించారు. ఏపీ, తెలంగాణ తనకు రెండు కళ్లు వంటివి అని చంద్రబాబు పేర్కొన్నారు. ఇంతవరకు శక్తిమేర పార్టీని సమర్థంగా నడిపానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, నా బలం, బలగం టీ-డీపీ నాయకులు, కార్యకర్తలేనని పేర్కొన్నారు.

# కులంతో కాదు.. ప్రతిభతోనే భవిష్యత్తు

మొదటి పేజీ తరువాయి...

లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89 శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేందుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నా మన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు. మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిరది వాస్తవం కాదా అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు, రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ ఛైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండాలి

మొదటి పేజీ తరువాయి...

వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లతో పాటు అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది. వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధరను కేంద్రం పెంచింది.

# యువగళం పాదయాత్రపై పుస్తకం

కడప మే 28 (నిఘా న్యూస్)

వైకాపా అరాచక పాలనపై గళమెత్తుతూ తాను చేపట్టిన యువగళం పాదయాత్ర విశేషాలతో రూపొందించిన 'ద వాయిస్ ఆఫ్ పీపుల్' పుస్తకావిష్కరణ మహానాడు వేదికపై జరిగింది. తొలి ప్రతిని యువనేత నారా లోకేశ్ సీఎం చంద్రబాబుకు అందజేశారు. 2023 జనవరి 27న కుప్పం శ్రీవరదరాజస్వామి పాదాలచెంత నుంచి ప్రారంభించి 226 రోజులపాటు- లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఏపీ రాజకీయాలను మలుపుతిప్పింది.2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు- 3,132 కి.మీ మేర జ్కైత్రయాత్రలా సాగింది. పాదయాత్రలో తనకు ఎదురైన అనుభవాలు, యాత్రను అడ్డగించేందుకు నాటి వైకాపా ప్రభుత్వం అడుగడుగునా సృష్టించిన అడ్డంకులు, ఆనాటి అరాచకపాలనలో ప్రజలు ఎదుర్కొన్న కష్టాలు, కన్నీటిగాథలను ఈ పుస్తకంలో సచిత్రంగా కళ్లకు కట్టినట్లుగా చూపారు. పుస్తకాన్ని ఆసక్తిగా తిలకించిన చంద్రబాబు. యువనేత లోకేశ్‌ను అభినందించారు. యువగళం పాదయాత్ర ద్వారా రాష్ట్ర ప్రజల్లో చ్కైతన్యం నింపారని, ఆనాటి అనుభవాలను పుస్తకరూపంలో తేవడం బాగుందంటూ ప్రశంసించారు.

# బీజేపీ నేతలకు కిషన్ రెడ్డి వార్నింగ్

హైదరాబాద్ మే 28 (నిఘా న్యూస్)

తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు ప్రెస్ మీట్లు పెట్టి వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**అనుమతి తప్పనిసరి**

పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హుందాగా ప్రవర్తించాలని సూచించారు.

**పోరాటం చేయాలి**

బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# జస్టిస్ యశ్వంత్ వర్మపై అభిశంసన

న్యూఢిల్లీ మే 28 (నిఘా న్యూస్)

ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను పదవి నుంచి తొలగించే ప్రక్రియ చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైనట్టు సమాచారం. ఈ మేరకు పార్లమెంట్ వానాకాల సమావేశాల్లో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిసింది. జస్టిస్ యశ్వంత్‌వర్మ ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో ఆయన నివాసంలో అగ్నిప్రమాదం జరిగి, భారీగా నోట్ల కట్టలు బయటపడి కలకలం రేగిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు ముగ్గురు జడ్జీలతో ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరిపి, జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలు నిజమేనంటూ నివేదిక ఇచ్చింది. మే 9న అప్పటి సుప్రీం చీఫ్ జస్టిస్ సంజీవ్‌ఖన్నా, ఈ నివేదికను, జస్టిస్ యశ్వంత్‌వర్మను అభిశంసించి, పదవి నుంచి తొలగించాలన్న సిఫార్సును రాష్ట్రపతికి, ప్రధానికి పంపారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఇటీవలే సుప్రీం సీజే ప్రతిపాదనను రాజ్యసభ ఛైర్మన్, లోక్‌సభ స్పీకర్‌లకు పంపినట్టు సమాచారం. అభిశంసన మార్గదర్శకాల ప్రకారం లోక్‌సభ, రాజ్యసభల్లో ఈ ప్రతిపాదనను ప్రవేశపెడతారు. ఒక కమిటీ వేసి ఆరోపణలపై విచారణ చేయిస్తారు. ఆ కమిటీ ఇచ్చే నివేదికను ఇరు సభల్లో ప్రవేశపెట్టి చర్చిస్తారు. అనంతరం ఓటింగ్ నిర్వహిస్తారు. అభిశంసనకు అనుకూలంగా ఓటింగ్ జరిగితే, న్యాయమూర్తి తొలగిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేస్తారు. నిజానికి రాజీనామా చేయాల్సిందిగా జస్టిస్ యశ్వంత్‌వర్మను సుప్రీంకోర్టు కోరినా ఆయన నిరాకరించినట్టు సమాచారం. ఈ నేపథ్యంలోనే అభిశంసనకు సిఫార్సు చేసినట్టు తెలిసింది.

# మూసి కబ్జాలకు పెద్ద కథ ఉందయ్యా!

మొదటి పేజీ తరువాయి...

కబ్జారాయుళ్లు బతుకమ్మ కుంట సుందరీకరణ పనుల్లో భాగంగా తీసిన మట్టిని హైడ్రా ఇక్కడ డంపు చేస్తున్నట్లు బుకాయిస్తున్నారు. అందరూ చూస్తుండగా బహిరంగంగా కోట్లాది రూపాయల విలువైన దాదాపు నాలుగు ఎకరాల స్థలానికి కబ్జా రాయుళ్లు ఎసరు పెడుతున్న అంబర్ పేట మండల రెవెన్యూ యంత్రాంగం మాత్రం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. గతంలో ఈ మండలంలో పనిచేసిన తహసిల్దార్లు మూసీ బఫర్ జోన్ లోని ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చిత్తశుద్ధితో కృషి చేశారు. సదరు తహసిల్దార్ లపై ఎన్ని రాజకీయ ఒత్తిడిలు వచ్చినా వారు ఏమాత్రం భయపడకుండా కొత్త రోడ్డులోని మూసీ బఫర్ జోన్ స్థలాలను కాపాడారు. ఇందులో భాగంగా బఫర్ జోన్ లో మట్టి పోసిన కబ్జారాయుళ్లపై తహసిల్దార్లు అంబర్ పేట పోలీసులకు ఫిర్యాదు చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయించారు. అదేవిధంగా మట్టి పోస్తున్న దాదాపు 50 లారీలు, ట్రాక్టర్లను అప్పటి తాసిల్దార్లు సీజ్ చేశారు. ఇటీవల ఇక్కడ తహసిల్దారుగా పనిచేసిన వీరాబాయి యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ కు బదిలీపై వెళ్లారు. ఇదే అదనుగా కబ్జారాయుళ్లు రెచ్చిపోయి గత వారం రోజుల వ్యవధిలో లారీల్లో మట్టి తరలించి బఫర్ జోన్ స్థలాల కబ్జాకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా బఫర్ జోన్ లో మట్టి డంపు చేసే లారీ యజమానుల నుండి కూడా ఇక్కడి కబ్జారాయుళ్లు ఒక్కో లారీకి రూ. 350 వసూలు చేస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా బఫర్ జోన్ లో ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న వారికి మండల కార్యాలయంలో పనిచేసే క్షేత్రస్థాయి అధికారుల అండదండలు ఉన్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.

**అడిషనల్ కలెక్టర్ సందర్శన**

అలీ కేఫ్ కొత్త రోడ్లులోని మూసీ బఫర్ జోన్ లో కబ్జా రాయుళ్లు మట్టి పోసి చదును చేస్తున్న విషయంపై నిఘా దినపత్రికలో వార్త కథనం ప్రచురితం కావడంతో బుధవారం అడిషనల్ కలెక్టర్ ముకుంద రెడ్డి మూసీ పరివాహక ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కబ్జాలపై ఆరా తీశారు. ఈ విషయమై అంబర్ పేట మండల అధికారులు, సిబ్బందితో కూడా ఆయన మాట్లాడినట్లు తెలిసింది. మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన అడిషనల్ కలెక్టర్ ను పాత్రికేయులు కలిశారు. ఈ సందర్భంగా మూసీ బఫర్ జోన్ కబ్జాలపై పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు అది పెద్ద కథ అని ఆయన అనడం కోస మెరుపు.

# హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

హైదరాబాద్ మే 28 (నిఘా న్యూస్)

తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965, జూల్కై 7న జన్మించారు. ఢల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార□ండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార□ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార□ండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార□ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

# తమిళంలో నుంచే కన్నడ పుట్టింది

మొదటి పేజీ తరువాయి...

సందర్భంగా చెన్కైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'నా జీవితం, నా కుటుంబం తమిళ భాష' అని పేర్కొన్నారు. ఆయన వ్యాఖ్యలపై కన్నడిగులు మండిపడు తున్నారు. తాజాగా ఈ వివాదంపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందించారు. ఈ మేరకు నటుడి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిరచారు. కన్నడ పుట్టుకకు తమిళంతో సంబంధం లేదని పేర్కొన్నారు. కన్నడకు సుదీర్ఘ చరిత్ర ఉందని వ్యాఖ్యానించారు. కమల్ హాసన్‌కు ఆ విషయాలన్నీ తెలియవంటూ ఎద్దేవా చేశారు. కమల్ హాసన్ నటించిన థగ్ ల్కైఫ్ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో మంగళవారం చెన్కైలో జరిగిన సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో కమల్‌హాసన్ మాట్లాడుతూ 'కన్నడం.. తమిళం నుంచి పుట్టింది' అని కామెంట్ చేశారు. ఇదే కార్యక్రమానికి కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఆయన ఎదుటే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉయిరే, ఉరవే తమిళే (నా ప్రాణం, నా బంధుత్వం తమిళం) అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన కమల్ హాసన్ అనంతరం కన్నడ స్టార్ శివరాజ్ కుమార్‌ని ఉద్దేశించి మాట్లాడారు. 'శివరాజ్‌కుమార్ వేరే రాష్ట్రంలో నివసిస్తున్నా నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలు పెట్టేటప్పుడునా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్న) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి. బెంగళూరులో థగ్‌ల్కైఫ్ సినిమా బ్యానర్లను కొందరు ఆందోళనకారులు చించివేశారు. 'కర్ణాటకలో మీకు వ్యాపారం కావాలి కానీ కన్నడ భాషను అవమానిస్తారా అని ధ్వజమెత్తారు.

# టీడీపీలో మారుతున్న తరం... వేగవంతమైన నిర్ణయాలు

మొదటి పేజీ తరువాయి...

ఇప్పటి వరకు ఆయన ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా ఎన్నికవుతున్నారు. మహానాడు రెండవ రోజున పార్టీ అధ్యక్ష పదవికి సంబంధించి చంద్రబాబు నామినేషన్లను పలువురు నేతలు ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనలకు పార్టీ నేతలంతా మద్ధతు తెలిపారు. దీంతో చంద్రబాబు నాయుడు టీడీపీ జాతీయ అధ్యక్షుడిగా ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. చంద్రబాబును జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల కమిటీ ఛైర్మన్ వర్ల రామయ్య మహానాడు వేదికపై ప్రకటించారు. చంద్రబాబు పార్టీ పగ్గాలు చేపట్టాక కడపతో కలుపుకుని ఇప్పటి వరకు 25 మహానాడులు నిర్వహించారు. కరోనా నేపథ్యంలో రెండేళ్లు జూమ్ ద్వారా మహానాడు నిర్వహించారు. చంద్రబాబును 12వ సారి టీడీపీ అధినేతగా మహానాడు ఎన్నుకుంది. అనంతరం జాతీయ పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబుతో వర్ల రామయ్య ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ దేవుడు ఇచ్చిన శక్తితో పార్టీని సమర్థంగా నడిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరోసారి జాతీయ అధ్యక్షుడిగా ఎన్ని-క్కై-న అనంతరం మహానాడులో పార్టీ శ్రేణులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నా ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. తెలుగు జాతి ఉన్నంత వరకు తెదేపా ఉంటుంది. నా బలం, బలగం తెదేపా. నాపై కార్యకర్తలు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా. మహానాడులో ఆరు శాసనాలపై అర్థవంతంగా చర్చలు జరిగాయి. రాబోయే 40 ఏళ్లకు ప్రణాళిక రచించుకున్నాం. నక్సలిజం రూపుమాప డానికి నిరంతరం పోరాడిన పార్టీ తెదేపా. రాయలసీమలో ఫ్యాక్షనిజం తుదముట్టించి అభివృద్ధికి బాటలు పరిచాం. రాయలసీమ రాళ్ల సీమ కాదు రత్నాల సీమగా మారుస్తానని చెప్పాం. కోనసీమ కంటే సంపదలో అనంతపురం ముందుండడానికి తెదేపా కారణం. హైదరాబాద్‌లో మత ఘర్షణలను పూర్తిగా కట్టడి చేశాం. తెదేపా అధికారంలో ఉంటే అందరికీ రక్షణ ఉంటుంది. 2027 నాటికి పోలవరం పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. హంద్రీనీవా కింద చివరి భూములకు నీళ్ల కోసం రూ.3,800 కోట్లు ఖర్చు చేశాం. పోలవరం తర్వాత హంద్రీనీవాకు భారీగా ఖర్చు చేస్తున్నాం. వెలిగొండతో పాటు మిగతా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం అని చంద్రబాబు అన్నారు.

# మహానాడు ఓ డ్రామా కంపెనీ

మొదటి పేజీ తరువాయి...

నిలదీస్తారని పేర్కిన్నారు. చంద్రబాబు మహానాడులో ఫోజులు ఇస్తున్నాడు. టీడీపీ తెలుగు డ్రామా పార్టీ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుంది.. కడపలో మహానాడు పెట్టి, జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుందని నిలదీశారు. రాష్ట్రం ఎలాంటి పరిస్థితుల్లో ఉందో అందరూ చూస్తున్నారు.. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి. చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్ని-క్కై-న ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు.. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలని అని విమర్శించారు.. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదు.. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కనపెట్టలేదు.. ఎన్ని సమస్యలున్నా ప్రజలకు సంతోషంగా మేలు చేశామని జగన్ స్పష్టం చేశారు.

# రాజ్యసభకు కమల్ హాసన్

చెన్నై మే 28 (నిఘా న్యూస్)

మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్ హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డీఎంకేతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డీఎంకే-ఎంఎన్ఎం ఖరారు చేశాయి. ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఆరు, అస్సాంలో రెండు సీట్లు వీటిల్లో ఉన్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం. షణ్ముగమ్, ఎన్. చంద్రశేగరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి.విల్సన్, వైగో ఎగువసభ పదవీకాలం జులై 25తో ముగిసింది. ప్రస్తుతం ఆ రాష్ట్ర అసెంబ్లీలో డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దాంతో నాలుగు స్థానాలనూ ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డీఎంకే, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒక స్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డీఎంకే నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. అవినీతి, వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు, గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

**అన్నాడీఎంకే బలం అంతంతే, భాజపా మద్దతు కీలకం**

అన్నాడీఎంకేకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపీ గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించుకోవాలని భావిస్తే అది భాజపా, పీఎంకే ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. భాజపా ప్రస్తుతం అన్నాడీఎంకే పక్షానే ఉంది. తప్పకుండా ఇరుపార్టీలు సహకరించుకునే అవకాశం ఉంది.

## అయ్యప్ప దేవాలయ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే కేపీ పూజలు



**కుత్బుల్లాపూర్, మే 28 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ పరిధిలో శ్రీనివాస్ నగర్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం రెండో వార్షికోత్సవ వేడుకలలో ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణ్ గురు స్వామి, బ్రహ్మ శ్రీ రాజన్ నంబూద్రి గురు స్వామి, నాగార్జున ఆచార్యులు (లాలూ స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ నిజాంపేట్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయం భక్తుల కోరికలు తీరుస్తూ అనతి కాలంలోనే అభివృద్ధి చెందిందన్నారు. అయ్యప్ప స్వామి కృపాకటాక్షాలు భక్తులపై తప్పక ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి,మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు ప్రణయ ధనరాజ్ యాదవ్, రఘూవేంద్ర రావు, రవి కిరణ్, బాలాజీ నాయక్, బొర్రా దేవి చందు ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, హరి బాబు, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళా నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి నగదు సాయం

### ఆపదలో అండగా నిలుస్తున్న మేదరి కుటుంబం



**కారేపల్లి, మే 28 (నిఘా న్యూస్):** కారేపల్లిలో ఇటివల మృతి చెందిన కుటుంబాని ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మేదరి వీరప్రతాప్ కుటుంబం అండగా నిలిచింది. వైరాఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలతో బుధవారం కారేపల్లిలోని ఇటివల మృతి చెందిన వడ్డేంపుడి రఘురాం కుటుంబానికి నగదును విశ్రాంత ఉద్యోగి మేదరి ఎలిజబెత్ రాణి చేతుల మీదిగా అందజేశారు. కారేపల్లిలో ఏ ఆపద వచ్చినా మేదరి కుటుంబం తమ వంతు ఆర్థికంగా, ప్రభుత్వం పరంగా ఆదుకోవటానికి ముందుటున్నారు. సాయం అందించిన మేదరి కుటుంబానికి బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో మేదరి ఎలిజబెత్ రాణి, సోసైటీ డైరక్టర్ అడ్డగోడ ఐలయ్య, తాజుద్దీన్, కేసగాని రామారావు, తురక రవి, నాగరాజు, శ్రీను, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు

### మండల వైద్య ఆరోగ్య అధికారి డా. ప్రియదర్శిని



**వికారాబాద్, మే 28 (నిఘా న్యూస్):** వివిధ కారణాల వలన వ్యాధి నిరోధక టీకాలు వేయించుకొని చిన్నారులకు మే నెల 21వ తేదీ నుండి మే నెల 28వ తేదీ వరకు కొనసాగిన రెండవ విడత మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమంలో భాగంగా 35 మంది చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించడం జరిగిందని దౌల్తాబాద్ మండల వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ అమూల్య ప్రియదర్శిని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తేనే చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో టి.బి ముక్త భారత్ కొనసాగుతుందన్నారు. మూడు రోజుల కంటే జ్వరం అధికంగా ఉంటే నిర్లక్ష్యం చేయకుండా ప్రజలు దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సందర్శించి, డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొందాలని కోరారు. వర్షాలు కురుస్తున్నాయి, కావున అంటువ్యాధులు సోకే ప్రమాదం ఉండడంతో, వైద్య సిబ్బంది ఇంటింటికి సందర్శించి ఫీవర్ సర్వే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలోని ఓ.పి వైద్య విభాగంలో ప్రతిరోజు 100మంది ప్రజలు వైద్య సేవలు పొందుతున్నారని అన్నారు. దౌల్తాబాద్ ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### రికార్డులు పరిశించిన జిల్లా వ్యవసాయ అధికారులు



**శామీర్‌పేట, మే 28 (నిఘా న్యూస్):** పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ఎల్. సుగుణ బాయి బుధవారం ఏదులాబాద్, మాదారం ప్రతాపసింగారం దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనికి నిర్వహించి కొనుగోలు కేంద్రం రికార్డులు పరిశీలించడం జరిగింది. ఇందులో భాగంగా కొనుగోలు కేంద్రాలలో తగినంత హమాలీలను ఏర్పాటు చేసి, దాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, ధాన్యం తూకం చేసిన వెంటనే రైస్ మిల్లుకి తరలించవలసినది గా సూచించడం జరిగింది. ధాన్యం కొనుగోలు చేయునప్పుడు అవసర మైన టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ మీటర్ లను తగు మొత్తంలో ఏర్పాట్లు చేయవలసిందిగా కొనుగోలు కేంద్ర ఇన్చార్జ్ లకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొన్న వెంతనే ట్యాబ్ (ఆన్లైన్) లో రైతు వివరములు నమోదు చేయ వలసిందిగా దాన్యం కొనుగోలు ఇన్చార్జిలకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. రైతు తమ ధాన్యం అమ్మిన 48 గంటలలో నేరుగా వారి ఖాతాలో డబ్బులు జమచేయడం జరుగుతుందని పెర్కొన్నారు.

# వరంగల్ పశ్చిమలో.. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల

- జీఓ విడుదల చేసిన ప్రభుత్వం
- సీఎం డిప్యూటీ సీఎం రేవంత్, భట్టి చిత్ర పటాలకు క్షీరాభిషేకం : ఎమ్మెల్యే నాయిని





**వరంగల్, మే 28 (నిఘా న్యూస్):** వరంగల్ పశ్చిమ విద్యా సిగలో మరో మైలురాయి దాటిందని, ఈ మహత్తర ఘట్టానికి 200 కోట్లతో జీఓ జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి. ప్రధాన విద్యావ్యవస్థ పటిష్టంగా ఉన్న నగరంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేయడం ద్వారా వరంగల్ పశ్చిమ నియోజకవర్గం విద్యా హబ్‌గా మారనున్నదని తెలిపారు. బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా బడుగు బలహీన వర్గాలకు విద్య అందించేందుకు నాలుగు వేల కోట్లతో నిన్న 20కొత్త ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తంచేశారు. హనుమకొండ చరిత్రలో ఇది సువర్ణ అధ్యాయం అని పేర్కొన్నారు.గతంలో జరగని ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రజాప్రభుత్వంలో జరుగుతున్నాయని మెడికల్ హబ్ గా, ఎడ్యుకేషన్ హబ్ గా ఆధ్యాత్మిక నగరంగా అభివృద్ధి చెందుతున్నదని చరిత్రలో ఎన్నడూ జరగని భద్రఖాళి అమ్మవారి మాడవీధులు,చెరువు ప్రక్షాళన పనులు జరుగుతున్నాయని అన్నారు.నిన్న ఒక్కరోజే పశ్చిమ నియోజవర్గానికి మరో రెండు కీలక అభివృద్ధి జీఓ లను ప్రభుత్వం మంజూరు చేసిందని రానున్న రోజుల్లో మీడియా ముందుకు తీసుకువస్తానని అన్నారు.ప్రజా ప్రభుత్వంలో భాగంగా నగరంలో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్న తరుణంలో కొన్ని చోట్ల ప్రజలకు కొద్దిపాటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారికి న్యాయం చేయాలని వారికి అండగా ఉంటామని ఎమ్మెల్యే. తెలిపారు.కొడిగుద్దుమీద ఈకలు పీకే పనిలో ప్రతిపక్ష నాయకులు ఉన్నారని చిన్న అంశాలను అభివృద్ధి ఆటంకులుగా ఉంటున్నారని మండిపడ్డారు. గతంలో మీ హయాంలో రహదారి చిరు వ్యాపారుల కోసం షట్టర్ ఏర్పాటు చేసి కేవలం మీ బినామీలకు ఇచ్చుకున్నది వాస్తవం కదా అని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పు కార్యక్రమంలో నష్టపోతున్న చిరు వ్యాపారాలకు వేజ్ అండ్ నాన్వెజ్ కాంప్లెక్స్ లో అవకాశాలు కల్పిస్తానని మీడియా ముఖంగా భరోసా కల్పించారు.మీ రాజకీయ జీవితంలో ప్రజలు 10 ఏళ్ళు పట్టం కడితే కనీస అభివృద్ధి చేయని మీరు నేడు ప్రజలకు మాకు అందలం ఎక్కిస్తే మేం చేస్తున్న అభివృద్ధికి ప్రశంసలు ఇవ్వకపోయినా పర్వాలేదు కానీ విమర్శలు, ఖండించడం లాంటివి చేయొద్దని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో ఏ జిల్లాకు రాలేని నిధులను ఇక్కడకు తెచ్చుకుంటూ ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటున్నామని 15 నెలల్లో జరిగిన ప్రతి కార్యక్రమంపై క్యాలెండర్ విడుదల చేస్తానని మీకు చిత్తశుద్ధి ఉంటే చర్చకి సిద్ధమా అని సవాల్ విసిరారు.నా స్థాయి కాదు అని గతంలో ప్రగల్భాలు పలికిన నేతలారా ఇప్పుడు నేను ఎమ్మెల్యేగా ప్రజల సహకారంతో గెలిచి మీ పాలనలో కంటే ఎక్కువ అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అనంతరం స్థానిక నేతలతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు ఈ వి శ్రీనివాస్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు.జిల్లా మహిళా అధ్యక్షులు బంక సరళ యాదవ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు రామకృష్ణ,బ్లాక్ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి,సంపత్ యాదవ్,అంబేద్కర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



నారాయణపేట జిల్లాలో నాలుగు రోజుల నుంచి ప్రతిరోజు ఏదో ఒక సమయంలో దంచి కొడుతున్న వర్షాలు. నారాయణపేట ధన్వాడ మరికల్ దామరగిద్ద, నర్వ, ఊట్కూర్ మాగనూరు కృష్ణ మండలాలలో ప్రతిరోజు కురుస్తున్న వర్షం వలన ఇబ్బందులకు గురవుతున్న ప్రజలు. ప్రతి సంవత్సరం మే నెలలో దంచి కొడుతున్న ఎండలు, అయినా ఈ సంవత్సరం వర్షం దంచి కొడుతున్నది. రైతులు పత్తి విత్తనాలు నాటాల లేదా అయోమయంలో ఉన్నారు.

– నారాయణపేట, మే 28 (నిఘా న్యూస్):

## షాద్‌నగర్‌లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### కమ్మ సేవా సమితి డివిజన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు



**షాద్‌నగర్, మే 28 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా షాద్నగర్ పట్టణ పరిధిలోని ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు 102 వ జయంతి వేడుకలను షాద్ నగర్ కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నందమూరి తారక రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కమ్మ సేవా సమితి షాద్ నగర్ డివిజన్ అధ్యక్షులు పాతూరి వెంకట్రావు మాట్లాడుతూ తెలుగునేల పులకించి పోయే తెలుగు బిడ్డ, తెలుగు ప్రజలందరి చేత అన్న గారు అనిపిలిపించుకున్న మహానేత, దక్షిణ భారతదేశంలో పుట్టిన ముద్దుబిడ్డ చరిత్ర మరువని యుగపురుషుడు మాజీ ముఖ్య మంత్రి కీర్తిశేషులు నందమూరి తారక రామారావు అని తెలుగు నేల ఉన్నంత వరకూ ఆయన చిరస్మరణీయుడనీ, తెలుగు వారి సామాజిక రాజకీయ జీవనంలో ఎన్టీఆర్‌ది ఓ కీలక ఘట్టం అనీ ఆ మహానాయకుడి శత జయంతి ఉత్సవాలను రెండు తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకుంటు న్నారనీ కొనియాడారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి ఆయన చేసిన గొప్ప సేవలను తెలుగు ప్రజలు ఎన్నటికీ మర్చిపోరని కొనియాడారు. ఆయన నాయకత్వం అద్భుతాల నిలయం.. ఆయన దారి అనితరసాధ్యం అంటూ కీర్తించారు. భారతీయ సినిమాపైనే కాకుండా దేశ రాజకీయాల్లోనూ చెరగని ముద్రవేసి తనదైన చరిత్రను సువర్ణాక్షరాలతో లిఖించుకున్న మహనీయుడు ఎన్టీఆర్ అనీ, కృషి ఉంటే మనుషులు రుషులవుతారనే పదానికి నిలువెత్తు సాక్ష్యంగా నిలిచి చరిత్రలో యుగ పురుషుడిగా నిలిచిపోయిన ఎన్టీఆర్ శత జయంతి అందరికీ పండగ లాంటిదని అన్నారు. ఆయనకు గౌరవ ప్రదమైన భారత రత్న పురస్కారం ఇవ్వాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మ సేవా సమితి నాయకులు బండారుపల్లి నాగేశ్వర రావు, పాతూరి సత్యనారాయణ, పినపాక ప్రభాకర్, గుదే వసంత రావు, మక్కపాటి మల్లేశ్వర రావు, నువ్వుల నాగేశ్వరరావు, ఆలపాటి పూర్ణ, కూకట్ల సత్యనారాయణ, రామ సుబ్బారావు, కొడాలి సురేష్, కృష్ణారావు, కోలారు సాంబయ్య, ఎర్రగుంట్ల శ్రీనివాసరావు, నాగేశ్వర రావు, కోటేశ్వర రావు, కట్టా అప్పారావు, గుదే మస్తాన్ రావు, కంకల్ శ్రీను, కట్టా హరి, కొత్త ప్రభాకర్, కొర్రపాటి శ్రీనివాస్, కనుమూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు రెడ్డి



**శ్రీకాళహస్తి, మే 28 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలోని జయరాం రావు వీధిలోని శ్రీసరస్వతి బాయ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని జనమాల గురు సాత్విక ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలో సైనిక్ స్కూల్స్ ప్రవేశ పరీక్ష లో అర్హత సాధించారు. సందర్భంగా శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, అంజూరు తారక శ్రీనివాసులు చిన్నారిని సత్కరించి సరస్వతి దేవి చిత్రపటాన్ని బహుకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జలమాల గురవయ్య,గోపి, దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి సభ్యుడు రాయల్, నియోజవర్గం యువజన అధ్యక్షుడు శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ ఉత్తరాది శరవణ కుమార్, కంటా ఉదయ్ కుమార్, ఆశ కిరణ్, ముని చందు, చారుశీల, కళ్యాణ్, సుధీర్, విజయ్ కుమార్ రెడ్డి, ముని కుమార్, లోక తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ మహిళలకు ఆరోగ్యంపై అవగాహన

- గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు
- మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్



**తాండూరు, మే 28 (నిఘా న్యూస్):** డాక్టర్లు సూచించిన ప్రకారం గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని తద్వారా గర్భిణీ స్త్రీలు సుఖ ప్రసవం అయి తల్లి శిశువు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని మండల వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గోపాల్ గర్భిణీ స్త్రీలకు భరోసా కల్పించారు. బషీరాబాద్ మండల పరిధిలోని నవలగా గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పి.హెచ్.ఎన్ ఎలిజబెత్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రక్తహీనతకు గురికాకుండా ఆరోగ్య కేంద్రంలో అందించే ఔషధాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఔషధాలు తీసుకుని విధానంపై వివరంగా అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకుంటూ ఉంటూ, ఏ చిన్న అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొందడం శ్రేయస్కరం అని హితవు పలికారు. ప్రసవానికి ప్రసవానికి మధ్య ఎడం పాటించాలని కోరారు. గర్భిణీ స్త్రీలందరూ ఆరోగ్య నియమావళి పాటించి, ఆరోగ్యంగా ఉండి సుఖ ప్రసవం అయి తల్లి శిశువు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. గర్భిణీ స్త్రీలందరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలని సూచించారు.

## ఖానాపురంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**అనంతగిరి, మే 28 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన ఎన్టీఆర్ వీర అభిమానీ జొన్నలగడ్డ నాగేశ్వరరావు,వారి కుమారులు రంగారావు ఎన్టీఆర్ జయంతి వేడుకలను గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మవిశ్వాసానికి, ఆత్మ గౌరవానికి ఎన్టీఆర్ మారుపేరు అన్నారు .రాజకీయ పార్టీని ప్రారంభించి 9 నెలలు అధికారం చేజిక్కించుకున్న ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు. ఎన్టీఆర్ వెనకబడిన వర్గాల వారి సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేశారని, ముఖ్యమంత్రిగా ఆయన పాలన ఎందరికో మార్గదర్శకంగా నిలిచిందన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన మహానేత ఎన్టీఆర్ అని ఎప్పటికీ తెలుగు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి చేసిన వైరా ఎమ్మెల్యే



**కారేపల్లి, మే 28 (నిఘా న్యూస్):** రైతు సంక్షేమం విషయంలో తెలంగాణ ప్రభుత్వం రాజీ లేకుండా పని చేస్తుందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. బుధవారం కారేపల్లి సోసైటీ కార్యాలయంలో పచ్చిరొట్టవిత్తనాల పంపిణి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు ఆధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు పండిరచిన వరి ధాన్యానికి ఇస్తున్న బోనస్, రైతుభరోసా పెట్టుబడి పధకాన్ని మరిపిస్తుంద న్నారు. ఖరీఫ్ సీజన్‌లో కారేపల్లి మండలంలో 289 మంది రైతులకు రూ.73.60 లక్షల వరి బోనస్ రూ.500 వారి ఖాతాలలో జమ చేయటం జరిగిందన్నారు. రబీ సీజన్‌లో సైతం బోనస్ జమ కార్యక్రమం నడుస్తుందన్నారు. మండలంలో 5249 మంది రైతు లకు రూ.46.19కోట్లు రుణమాఫీ జరిగిందన్నారు. రైతు భరోసా క్రింద ఇప్పచి వరకు 1,500మంది రైతులకు గాను రూ. 12.78 కోట్లు జమ అయ్యాయని తెలిపారు. రాష్ట్రం ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్న రైతు సంక్షేమ విషయంలో రాజీ లేకుండా పని చేస్తుందన్నారు. వైరాలో నిర్వహించిన ఉద్యోగ మేళతో నిరుద్యోగుల కండ్లలో అనందం తనకు సంతృప్తినిచ్చిందన్నారు. ఉద్యోగ మేళాకు 12వేల మంది హాజరుకాగా 4,050మందికి రూ.15వేల నుండి రూ.60వేల జీతభత్యాలు గల ఉద్యోగాలు ఇప్పించటం జరిగిందన్నారు. ఏడాదిన్నర పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు ఇవ్వటమే లక్ష్యంగా పని చేసినట్లు తెలిపారు. పధకాలు రాని వారు నిరుత్సహ పడాల్సి అవసరం లేదని వారికి కూడా పథకాలు ఫలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రసాయన ఎరువుల వాడకంతో వాతావరణ పరంగానే కాక మానవ ఆరోగ్యపరంగా ఎన్నో అనర్ధాలు ఉన్నాయన్నారు. రసాయన ఎరువు వాడకం తగ్గించి దానికి సమానమైన జీవరాసాయన ఎరువులను ఉత్పత్తి చేసే జిలుగు, జనుము, పెసర వంటి పచ్చిరొట్ట ను సాగు చేయాలన్నారు. పచ్చి రొట్ట ఎరువును ప్రోత్సహించటానికి 50శాతం సబ్సిడీతో విత్తనాలు అందించటం జరుగుతుందని దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా ఏడీఏ తుమ్మలపల్లి కరుణశ్రీ, ఎంపీడీవో జీ.సురేందర్, డీప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఏవో బీ.అశోక్‌కుమార్, సోసైటీ డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, కొత్తురి రామారావు, మర్సకట్ల రోషయ్య, మాజీ ఎంపీపీ బానోత్ దేవ్లానాయక్, పగడాల మంజుల, మాజీ సోసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరరావు, కార్యదర్శి బొల్లు హనుమంతరావు, సురేందర్‌మనియార్, పోలగాని శ్రీనివాస్, ఎండీ.యాకూబ్ అలీ, మాలోత్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక మారుతీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్త కమిటీ ఎన్నికైన సందర్భంగా బుధవారం అంబర్‌పేట్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ ను కలిసిన కమిటీ సభ్యులు.
- అంబర్‌పేట, మే 28(నిఘా న్యూస్):



నల్లకుంట డివిజన్ లోని నరసింహ బస్తీలో రూ.5లక్షలతో చేపట్టిన నూతన మంచినీటి పైప్ లైన్, రూ.40లక్షలతో ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్ నిర్మాణ పనులను గురువారం అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, కార్పొరేటర్ అమృతతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిప్యూటీ జనరల్ మేనేజర్ విష్ణువర్ధన్ రావు, మేనేజర్ రోహిత్, జిహెచ్ఎంసి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్, ఏఈ ప్రశాంత్, వర్కింగ్ స్పెక్టర్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
- అంబర్‌పేట, మే 28(నిఘా న్యూస్):

## మల్లాపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**మల్లాపూర్, మే 28(నిఘా న్యూస్):** దివంగత మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు 102 జయంతి వేడుకలను తెలుగుదేశం నేత సూర్ణం రాజేష్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా మల్లాపూర్ హెచ్ బి. కాలనీలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి బర్తే డే కేక్ ను కట్ చేసి పిల్లలకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, దేశంలోనే మొట్టమొదటి సారిగా రెండు రూపాయల కిలో బియ్యం ప్రవేశపెట్టి పేదల మనసు దాచుకున్న ఏకైక వ్యక్తి నందమూరి తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కంది నర్సింహ, బొడ్డు శీను, సిహెచ్ గణేష్, వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్‌ను కలిసిన మారుతీ నగర్ నూతన కార్యవర్గం



**అంబర్‌పేట, మే 28(నిఘా న్యూస్):** గోల్నాక మారుతి నగర్ సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా సభ్యులు డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంక్షేమ సంఘం సురేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి నవకాంత్, కోశాధికారి ఎస్. సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి గణేష్ లను కార్పొరేటర్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



శేరిలింగంపల్లి, మే 28 (నిఘా న్యూస్): నందమూరి తారకరామారావు 102 వ జయంతి వేడుకలను యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో అభిమానుల, నాయకుల మధ్య ఘనంగా తెలుగు తేజం ఎన్టీఆర్ 102వ జన్మ దిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేశారు. అనంతరం యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు, చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా పలువురు ఎన్టీఆర్ అభిమానులు.. రావిపాటి వెంకటేశ్వర్లు, రావిపాటి కోటేశ్వరరావు, తాంద్ర రాంచందర్ గౌడ్,బండారు శ్రీనివాస్ ముదిరాజ్,వినోద్, తులసి, వంశీ, రావిపాటి శ్రీనివాస్, రావిపాటి విష్ణు, బలరాం, రాజు, వేంకట రమణ,వీర భద్ర రావు,సుబ్బారావు,యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు కృష్ణ,వంశీ, ప్రవీణ్, వినోద్, అశోక్, శ్రీకాంత్, చిన్న, రాము, ప్రణీత్, భార్గవ్, నాగ సాయి,రమేష్, కిరణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఉప్పల్, మే 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ బీరప్ప గడ్డలోని టిడిపి కార్యాలయంలో బుధవారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థపాక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నట రత్న నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్బంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నియోజకవర్గ నాయకులు పబ్బతి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాంబాబు, కృష్ణ రెడ్డి, మహేష్ రాజు, స్వామి అనిల్, నాయకులు కార్యకర్తలు పాల్కొన్నారు.

# 16కోట్లతో రుద్రారం జడ్పీ పాఠశాలకు నూతన భవనం




### కేజీ నుండి పీజీ వరకు ప్రభుత్వ విద్యా సంస్థల్లో ఉచిత విద్య
### పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్‌చెరు, మే 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోనే రుద్రారం గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను 16 కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో ఆదర్శ పాఠశాలలుగా తీర్చిదిద్దబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఎం వై కే లాటిక్రేట్ సంస్థ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణ ప్లాన్, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రారం గ్రామ పరిధి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి పాఠశాల భవనాలను ఆధునిక సాంకేతికతో నిర్మించబోతున్నట్లు తెలిపారు. ఎం వై కే లాటిక్రేట్ పరిశ్రమ సహకారంతో 16 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రముఖ ఆర్కిటెక్చర్ సంస్థ కృతిక ద్వారా ఆధునిక వసతులతో నిర్మించనున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మూడు ఎకరాల 34 గంటల స్థలంలో 43,378 చదరపు అడుగుల విస్తీర్ణంతో 15 తరగతి గదులు, మండల పరిషత్ పాఠశాలను ఒక ఎకరా 23 గుంటల స్థలంలో 26,586 చదరపు అడుగుల విస్తీర్ణంలో 10తరగతి గదులు నిర్మించబోతున్నట్లు తెలిపారు.

వీటితోపాటు ఫుట్ బాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ కోర్టులను నిర్మించ బోతున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేలా పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఎందుకు గ్రామంలోని తల్లిదండ్రులు పాఠశాల బృందానికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. త్వరితగతిన పాఠశాల నిర్మాణం పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండు, మాజీ ఎంపీటీసీలు రాజు, హరి ప్రసాద్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వర్ నాయక్, ఎంవైకే లాటిక్రేట్ సంస్థ ప్రతినిధి రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

ఇల్లందు, మే 28 (నిఘా న్యూస్): తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం మాజీ ముఖ్యమంత్రి వర్యులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఇల్లందులో ఉన్న బుగ్గ వాగు బ్రిడ్జి వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి ఇల్లందు టిడిపి మండల నాయకులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు,ఈ సందర్భంగా పుట్ట ఉపేందర్ యాదవ్,క్లింట్ రోచ్ మాట్లాడుతూ, పేద ప్రజల అవసరాలను తీర్చటమే తన జీవిత ఆశయంగా భావించిన ఎన్టీఆర్ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దర్శినికుడు అని అన్నారు. అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు నిచ్చి.మండల వ్యవస్థతో పాలక రంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లి పక్కా ఇల్లు నిర్మాణంతో పేదలకు అండగా నిలిచారని.కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేద ప్రజల ఆకలి తీర్చారన్నారు.ఆయన మనసులో ఉన్నది ఒక్కటే నా తెలుగు జాతి సగర్వంగా తలెత్తుకొని నిలబడాలి అనే సంకల్పం. చరిత్రలో స్థానం సంపాదించు కోవటం కాదు చరిత్రనే సృష్టించిన మహనీయుడు అన్నారు. తదుపరి స్థానిక ఇల్లందు కరెంట్ ఆఫీస్ నందు కేక్ కట్ చేసి స్థానికులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ నాయకులు పుట్ట ఉపేందర్ యాదవ్, క్లింట్ రోచ్,పుట్ట



అరుణ యాదవ్, తోలేం వెంకటస్వామి,గూళ్ల మొగిలి, నూతనపాటి వెంకటేశ్వర్లు, కోత్వాల శ్రీనివాస్, తోటకూరి ప్రేమ్, అనిల్, శ్రీనివాస్,సురేష్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా అరికట్టేందుకు చెక్ పోస్టులు

**నారాయణపేట, మే 28 (నిఘా న్యూస్):** పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి నారాయణపేట జిల్లా పరిధిలోని జిల్లా, రాష్ట్రాల సరిహద్దులో ఆరు చెక్ పోస్టులు, ఒకటి అంతర్ జిల్లా చెక్ పోస్ట్ మొత్తం ఏడు చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా జిల్లా, రాష్ట్రాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్‌ల వారిగా సమన్వయంతో పని చేస్తారని, పశువులను అక్రమంగా తరలిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం ముందస్తు భద్రత చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని అన్నారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు పండుగలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో తమ పండుగలను జరుపుకోవాలని ఎస్పీ కోరారు.




# రేపు జరిగే రాష్ట్ర వ్యాప్త ధర్నాను జయప్రదం చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నరసింహ



**అబ్దుల్లాపూర్‌మెట్, మే28 (నిఘా న్యూస్):** జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలని ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని కోరుతూ ఈనెల 30న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసు ముందు నిర్వహించే ధర్నాని జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల నరసింహ పిలుపునిచ్చారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ మండలంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గత రెండు నెలలుగా బిల్లులు రావడం లేదని, కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి సౌకర్యాలను ఇప్పటి ప్రభుత్వం తీసివేసి పోమ్మనలేక పొగ పెట్టే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం ఎత్తి వేయాలని చూస్తుందని రెండు నెలలుగా ఎర్రటి ఎండలో పనిచేస్తున్నా ఇప్పటివరకు బిల్లులు రాలేదని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకి గత నాలుగు నెలలుగా జీతాలు లేవు అంటే,బిల్లులు సరిగా రాకుండా మేటీలకు జీతాలు సరిగా ఇవ్వకుండా చేయడం అంటే కూలీలందరూ బిల్లులు సకాలంలో రావట్లేదని విరక్తితో పనులు మానేసే విధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావునపై సౌకర్యాలు అన్ని కల్పించి పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, జాతీయ ఉపాధి హామీ పథకానికి అదనంగా నిధులు కేటాయించి, వందరోజుల పనిని 200 చేస్తూ కొలత పద్ధతి తీసివేసి కూలి ఆరు వందలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని కూలి రేట్లు పని దినాలు పెంచాలని ఈనెల 30వ తారీకు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ఉపాధి కూలీలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వర్గాల ముత్యాలు, కూలీలు అనూష సుజాత ఇందిరా పోచమ్మ రాజమణి అనిత, చంద్రకళ ఉన్నారు.

## దశలవారీగా కాలనీల సమగ్ర అభివృద్ధికి కృషి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మౌలాలి, మే 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని కాలనీల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. హెచ్‌బీ కాలనీ చైతన్య నగర్ డబుల్ బెడ్ రూమ్ డిగ్నిటీ హౌసింగ్ కాలనీ చైతన్య నగర్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ గుర్తింపు సాధించిన సందర్భంగా కాలనీవాసులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి ఘనంగా సన్మానించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని. చైతన్య నగర్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కాలనీలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బోడ నరేష్, లక్ష్మి, రమేష్, పాల్ రాజ్, అంజయ్య, జ్యోతి, నజీమా, రజిని, విద్యాధర్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లకుంటలో డ్రైనేజీ పనులు త్వరితగతిన చేపట్టండి



**నల్లకుంట, మే 28 (నిఘా న్యూస్):** నల్లకుంట డివిజన్ మయూరీ లేన్ లో డ్రైనేజీ పైప్ లైన్ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ ఇటీవలనే మరణించడంతో మధ్యలోనే పనులు ఆగిపోయి అక్కడి కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారని, ఆ పనులను వెంటనే చేపట్టాలని నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత వాటర్ వర్క్స్ ఎండీ అశోక్ రెడ్డిని కలసి విన్న వించారు. బుధవారం బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షుడు డా.ఎన్ గౌతంరావు, పార్టీ నాయకులతో కలిసి కార్పొరేటర్ ఎండీని కలిశారు. ఈ పనులు ఆగిపోవడంతో కాలనీలో ప్రజలు ఏ పని చేసుకోవడానికి కూడా ఇబ్బందిగా ఉందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పనులు వెంటనే చేపట్టాలని కోరారు.

## కుక్కల దాడిలో గొర్రెలు కోల్పోయిన బాధితుడికి కెఎల్ఆర్ సాయం



**మహేశ్వరం, మే 28(నిఘా న్యూస్):** మహేశ్వరం మండలం డీజే తండాలో 50 మూగజీవాలు మృతి చెందిన విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కె ఎల్ ఆర్ ట్రస్టు ద్వారా రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు. కుక్కల దాడులు అనారోగ్యంతో మూగజీవాలు మృతి చెందడంతో దేప భాస్కర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పిడుగుపాటు, వీధి కుక్కల దాడిలో 50 గొర్రెలు - మేకలు మృత్యువాత పడటం రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్యా నాయక్, కూన యాదయ్య, కాకి ఈశ్వర్ ముదిరాజ్, వత్తుల రఘుపతి, బంగారు గల్లా, లాజర్, సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, సేవియా నాయక్, గోపాల్ నాయక్, మోహన్ నాయక్, రామావత్ గోపాల్, మెగావత్ అర్య, రమావత్ యాది తదితరులు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**చిలుకానగర్, మే 28 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం చిలుకానగర్ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు టిడిపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రపంచవ్యాప్తంగా మహానటుడిగా, మహానాయకుడిగా వెలుగొందారని, ఆయన సేవలు తెలుగు జాతికి గర్వకారణమని అన్నారు. ఆడపిల్లలకు సమాన హక్కులు కల్పించడంతోపాటు, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసి, రెండు రూపాయలకే కిలో బియ్యం అందిస్తూ సామాన్య ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. చిత్రరంగంలో దేవుడు ఎలా ఉంటాడో ఎన్టీఆర్ రూపంలో కనిపించారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బజార్ హేమంత్ గౌడ్, శ్రీరామ్, మల్లేష్ యాదవ్, కోప్పుకిరష్ణారెడ్డి, శంకరయ్య, నరుణళ్ల నరేష్, పలమకుల రాజు, వెంకటరెడ్డి తో పాటు ఎన్టీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి

### ఎస్సైకి బిజెపి నేతల వినతి పత్రం



**మనోహరాబాద్, మే 28 (నిఘా న్యూస్):** గోవుల అక్రమ రవాణాను, గోహత్యను అరికట్టాలని గోవుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని మనోహరాబాద్ ఎస్ఐ సుభాష్ గౌడ్‌కు వినతి పత్రాన్ని అందించిన మండల బిజెపి నేతలు. గోవుల పరిరక్షణ మనందరి బాధ్యత సంబంధిత చెక్ పోస్ట్‌ల వద్ద ప్రతి వెహికల్ తనిఖీ చేయాలని ఎస్ఐ సుభాష్ గౌడ్‌తో తెలిపారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు పాగాల అజయ్, కొల్తూరి నరేష్ గౌడ్, మనోహరాబాద్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్, కాళ్ళకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, ఎర్ర కృష్ణ, సాయి కిరణ్ గౌడ్, సందా ప్రవీణ్ యాదవ్, ప్రణయ్, చల్ల నరేందర్, రచ్చ శ్రీకాంత్, పంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో పర్యటించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**తూప్రాన్, మే 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్‌లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. ముఖ్యంగా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో నిలిచిపోయిన నూతన ఎమ్మార్వో భవనాన్ని,ఇందిరమ్మ మోడల్ భవనాన్ని పరిశీలించిన పిదప నిర్మించిన విధానాన్ని వివరించారు. తదుపరి మున్సిపల్ కేంద్రంలోని కూరగాయల సమీకృత భవనాన్ని సందర్శించి కూరగాయల విక్రయిస్తున్న విక్రయ దారులను వ్యాపారం ఏ విధంగా కొనసాగుతుందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ పాత ఎంపీడీవో కార్యాలయాన్ని కూరగాయల సమీకృత భవనంలోకి మార్చడం జరుగు తుందన్నారు. అంతేకాకుండా మంజూరైన కోర్టు భవనాన్ని దీనిలో ఏర్పాటు చేయడం కొరకు ప్రక్రియ కొనసాగుతుందన్నారు, ముఖ్యంగా పర్యటించిన ఉమ్మడి మండలాలలో కురుస్తున్న అకాల వర్షానికి తడిసిన మొలకెత్తిన వడ్ల గింజను కొనుగోలు చేస్తామని రైతులెవ్వరు అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు, ఇందులో ఎంపీడీవో, ఇన్చార్జి ఎమ్మార్వో, సిబ్బంది ఉన్నారు.

## అవుకు పట్టణంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

### మండల టిడిపి అధ్యక్షుడు ఐవి. ఉగ్ర సేనారెడ్డి




**కొలిమిగుండ్ల, మే 28 (నిఘా న్యూస్):** అవుకు పట్టణంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు ఐవి. ఉగ్రసేనారెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఐవి.ఉగ్రసేనారెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఐ.వి .ఉగ్రసేనారెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని ప్రవేశపెట్టి కేవలం 9నెలల్లోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఒక్క ఎన్టీఆర్ కే దక్కిందని ఆయన అన్నారు.అనంతరం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఐ.వి.ఉగ్రసేనారెడ్డి టిడిపి నాయకులు కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఐవి ఉగ్రసేనారెడ్డి, దంతెల రమణ, ఇంకా మండలంలోని నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**మేడిపల్లి పంచవటి కాలనీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన మణిరామ్ నాయక్ ను దర్గా దయాకర్ రెడ్డి మాజీ చైర్మన్ (మేడ్చల్ గ్రంథాలయ సంస్థ), దేశ గోని శ్రీనివాస్ గౌడ్ (గీతా కార్మికా సంఘం అధ్యక్షులు), శ్రీను నాయక్, నాగేశ్వర రావు, సుమన్ రెడ్డి లు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.**

– మేడిపల్లి మే 28 (నిఘా న్యూస్):

# జూన్ 22న బీసీల భరోసా సభ



### కరపత్రాలను ఆవిష్కరించిన బీసీ కుల సంఘాలు

**తిరుపతి, మే 28(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అంబేద్కర్ పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ 22వ తేదీన బీసీల ఆత్మ గౌరవ భరోసా సభను నిర్వహిస్తున్నామని బీసీ వర్గాల అందరిని ఆహ్వానిస్తున్నామని బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్ బీసీ కుల సంఘాల నాయకులు తో కలిసి కరపత్రాలను ఆవిష్కరించారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘ నాయకులు మాట్లాడుతూ జూన్ 22న జరగనున్న బీసీ ఆత్మగౌరవ భరోసా సభను ఉద్దేశించి ఈనెల 29వ తేదీన తిరుపతి పెద్దకాపు వీధిలోని ఎస్ ఎల్ ఎస్ గ్రాండ్ హోటల్ లో కుల సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించనున్నామని అలాగే జూన్ 1వ తేదీన బాలాజీ కాలనీ పూలే విగ్రహం నుండి జిల్లా వ్యాప్తంగా బీసీలను చైతన్య పరచడానికి ప్రచార రథాలను పంపే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనదని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75సంవత్సరాలు అవుతున్న రాజ్యాంగం అమరలో నేటికీ బీసీ కులాలు 90 శాతం కులాలకు రాజ్యాంగం హక్కులు అధికారులు అందనివ్వకుండా చేస్తున్నారని, రాజ్యాంగం ప్రకారం తమకు రావలసిన హక్కుల కోసం జరగనున్న సభ కార్యక్రమంలో చర్చించి ప్రభుత్వాలతో పోరాడి మన హక్కులను మనం కాపాడుకుందాం రాజేష్ కేంద్ర రాష్ట్రాలు ప్రవేశపెడుతున్న జనగణనతో పాటు కుల గణన జరిపించేందుకు సమావేశమవు దామని బీసీల ఆత్మ గౌరవం భరోసా సభను విజయవంతం చేద్దామని ఉత్తరాది విజయ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మధు ఆచారి, సోము, భరత్, గిరి, నాగేంద్ర, జగదీష్, పోతులూరి వీరయ్య, ఉత్తరాది విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీ వైద్య కళాశాలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు




**తిరుపతి, మే 28(నిఘా న్యూస్):** తిరుపతి ఎస్వి వైద్య కళాశాలలో విశ్వవిఖ్యాతకు వైద్యరంగం జన్మదిన సందర్భంగా బుధవారం జరిగిన కార్యక్రమంలో తెలుగువారి ఘనతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ నందమూరి తారక రామారావు అని ఎస్వీ వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 102వ పుట్టిన రోజు వేడుకను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంతో ఘనంగా నిర్వహించి చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. తిరుపతిలో మొట్ట మొదటిసారిగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయాన్ని నిర్మించి మహిళలకు విద్యాభ్యాసం, ఉన్నత విద్యను అందించారు. పేద రోగులకు సూపర్ స్పెషాలిటీ వైద్యం అందించాలని ఒక మంచి ఉద్దేశంతో స్విమ్స్ ఆసుపత్రిని నిర్మించడం, పేద రోగులకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముందడుగు వేశారు. 1977 నవంబర్ 19న దివిసీమలో ఉప్పెన వచ్చి వేలాది మంది ప్రజలు మరణించిన ఘటన చూసి చలించిపోయి, యావత్తూ సినీపరిశ్రమను దివిసీమకు తీసుకువెళ్ళి మహనీయుడు ఎన్టీఆర్ జోలె పట్టి అక్కడ ప్రజల ఆకలిని తీర్చి, మేమున్నామంటూ భరోసా ఇచ్చి నటనతో పాటు సేవా కార్యక్రమాలలో తనకుతానే చాటి అని చెప్పిన గొప్ప మనస్సున్న మారాజు ఎన్టీఆర్ తరువాత తెలుగు వారి ఆత్మగౌరవం కోసం రాజకీయ అరంగేట్రం చేసి తొమ్మిది నెలలో పార్టీ పెట్టి అఖండమైన మెజారిటీతో తెలుగువారం అందరూ ఒకటే అని చాటి చెప్పి మహనీయుడు ఎన్టీఆర్. ఈ సందర్భంగా ఎస్వీ వైద్య కళాశాల వైద్యులు,వైద్య సిబ్బంది, ఆయన ఘనతను గురించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో చిన్నపిల్లల విభాగాధిపతి డాక్టర్ మనోహర్, డాక్టర్ జయచంద్ర నాయుడు,ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ ఏఎస్ కిరీటి, డాక్టర్ ఎస్. సునీత, డాక్టర్ ఎన్. మాధవి లత, డాక్టర్ ఎస్. సుబ్బారావు, బాలరాజు నాయుడు, ఏపీ ఎన్జీవో అధ్యక్షులు తిరుపతి ఎస్ సురేష్ బాబు, బాలాజీ, ఎం శ్రీనివాసులు,ఎస్సీ ఎస్టీ, తిరుపతి ఎస్ వి వైద్య కళాశాల నాయకులు గోవింద్, గోవర్ధన్, మురళి, ఎస్.వి. వైద్య కళాశాల పి.ఆర్ఓ.వీర కిరణ్ తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## చెత్త నగరంగా పేరు గడిస్తున్న హైదరాబాద్

- పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వండి
- సర్కారుకు ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ విజ్ఞప్తి



**హైదరాబాద్, జూన్ 5(నిఘా న్యూస్):** విశ్వనగరం, స్వచ్ఛ నగరంగా ప్రకటించబడిన హైదరాబాద్ మహానగరం, ఇప్పుడు చెత్త కుప్పలతో అస్తవ్యస్తంగా మారడం పట్ల "ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధ్యక్షుడు రంగయ్య ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రభుత్వం, పౌరులతో కలిసి తక్షణ చర్యలు తీసుకోవాలని పలు కీలక డిమాండ్లను ఆయన విడుదల చేశారు.అధికారులు 'స్వచ్ఛ హైదరాబాద్' గురించి మాట్లాడుతున్నారని, కానీ నిజానికి ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, దుర్గంధం, రోగాల విజృంభణ తప్ప మరేమీ కనిపించడం లేదని ఆయన విమర్శించారు. జిహెచ్ఎంసి ఇంటింటికీ తడి, పొడి చెత్త సేకరణ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు విఫలమవుతోందని ఆయన ఆరోపించారు. ఇది పర్యావరణ చట్టాల ఉల్లంఘన అని ఆయన అన్నారు. దీనిపై అధికారులు కఠిన చట్టాలను పటిష్ట అమలు చేయాలని, చెత్తను బహిరంగంగా పారవేసే వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జరిమానాలు మాత్రమే కాకుండా, పునరావృతంగా ఉల్లంఘించేవారికి కఠిన శిక్షలు విధించాలని, ప్రస్తుతం జిహెచ్ఎంసిలో ఈ-చలాన్ వ్యవస్థ ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అమలు బలహీనంగా ఉందన్నారు.

## మానవ హక్కుల సంఘం కోశాధికారిగా రమణారెడ్డి

**పలమనేరు, మే 28(నిఘా న్యూస్):** జాతీయ మానవ హక్కులు అవినీతి నిర్మూలన సంస్థ పలమనేరు నియోజకవర్గం ట్రెజరర్‌గా రమణారెడ్డిని ఎన్నిక చేసినట్లు ఆ సంస్థ జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం, యువజన నాయకుడు సోమరాజు, మణి ఓ ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగా బుధవారం పలమనేరు పట్టణంలోని మానవ హక్కుల కార్యాలయం నందు డి.సుబ్రమణ్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లా నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న మానవ హక్కుల సంస్థపై రమణా రెడ్డికి నమ్మకం కుదరడంతో ఆకర్షితుడై సంస్థలో చేరడం జరిగిందని పేర్కొన్నారు. ఇటువంటి ప్రజాసేవ చేయాలని అంకితభావం, నమ్మకం, పారదర్శకత, నిస్వార్థముతో పనిచేయాలనే సంకల్పం ఉన్నవారు అనేకమంది ముందుకు వస్తున్నవారని తెలిపారు. అందులో రమణారెడ్డి మంచి ఉత్సాహముతో ముందుకు వచ్చారన్నారు. సంస్థ ఆధ్వర్యంలో భవిష్యత్తులో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కారం కోసం పెద్ద ఎత్తున పోరాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నూతనముగా ట్రెజరర్ గా ఎన్నికైన రమణారెడ్డి మాట్లాడుతూ మానవ హక్కుల సంస్థ జిల్లా నాయకులు తనపై నమ్మకముతో ప్రజలకు సేవ చేయడానికి ట్రెజరర్




బాధ్యతను ఇచ్చిన జిల్లా నాయకులకు నియోజకవర్గ నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ తాను ఎల్లవేళలా నిస్వార్థముతో తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సేవ చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్ల నుండి ప్రజల సమస్యలపై పోరాడుతున్న మానవ హక్కుల సంస్థపై తనకు నమ్మకం కలిగి సంస్థలో చేరానన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు సరస్వతి, శ్రీదేవి, సాంబశివ, శ్రీనివాసులు, ఆనంద్ శివకుమార్, గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా యుగ పురుషుడు ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**శ్రీకాళహస్తి, మే 28 (నిఘా న్యూస్):** శాసనసభ్యులు బొజ్జలవెంకట సుధీర్ రెడ్డి, గెడిపూడి విజయకుమార్ సూచనలతో బుధవారం మాజీ కౌన్సిలర్ భీమాల మునిక్రిష్ట, నెమళ్ళూరు బుజ్జి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వేడుకలో బొజ్జల రిషితా రెడ్డి మాట్లాడుతూ సంక్షేమానికి కొత్త బాట చూపిన నందమూరి తారక రామారావు 102వ జయంతి జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు, పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అన్న ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు' అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు అని అన్నగా ఆడబిడ్డలకు ఆస్తి హక్కు ఇచ్చినా, మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లినా, పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచినా, కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చినా అది ఆ మహాను భావుడికే సాధ్యం అని కొనియాడారు. అన్న ఆశయాల కోసం ఆనాడు మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి అహర్నిశలూ కృషి చేసారని అదే వరవడిలో ఈనాడు మన శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఎన్టీఆర్ ఆదర్శాలను ముందు తీసుకొని వెళ్ళడానికి అహర్నిశలు కష్టపడి పనిచేస్తున్నారని రిషితారెడ్డి తెలిపారు. ఈ వేడుకలలో మనిరాజ నాయుడు, గుర్రప్పశెట్టి, సుబ్బయ్య, ఖాదర్ భాష, జీలానీ భాషా, డివి నారాయణ, షాకీరాలి, గోఫినాధ్, వెంకటేశ్ చౌదరి, షాకీరాలి, కెవి ప్రతాప్, మురళి, ఎమ్మెస్ రెడ్డి, ఆర్ముగం, భాస్కర్ గౌడ్, వెంకటరమణ, అస్మత్, అనిల్, మహమ్మద్, షేక్. బషీర్, కమల్, మధు, వాసు నాయుడు, శివ, సిద్దయ్య, అశోక్, ఖాదర్ వలి, ప్రవీణ్ చౌదరి, బాలాజి, శివారెడ్డి, మణి, శేఖర్, కరీమ్, సిద్దులయ్య, తెలుగు మహిళలు సుమతి, మల్లీశ్వరి, రేణుకాదేవి, కుమారి, అనూషా, అమరావతి, పద్మ, చంద్రకళ, చంద్రమ్మ, సుభాషిణి, అములు, మాధవి తదితరులు జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.





## పేదల కోసమే ఇందిరమ్మ ఇండ్లు

### భూమి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



**మహేశ్వరం, అర్బన్ మే 28(నిఘా న్యూస్):** నిరుపేదలకు అండగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉంటుందని ఆర్థిక స్థోమత లేక నిరుపేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని కందుకూరు మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోరుప్రోలు రాణా ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు డిల్లి శ్రీధర్ ముదిరాజ్ అన్నారు. కందుకూరు మండలంలో భూమి పూజలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమలులో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకం వర్తింపజేయాలని ప్రజా పాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ దశల వారీగా గూడు లేని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే నియోజక వర్గం ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మంచాల భాస్కర్, మహమ్మద్. రహీమ్,ఇందిరమ్మ లబ్ధిదారులు గుల్వి భాగ్య రమేష్, జంగిలి మహిపాల్, మంచాల నవీన్, గొల్లగూడెం లక్ష్మమ్మ, గుల్వి శ్రీలక్ష్మి,గంగరి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కొలిమిగుండ్ల, మే 28 (నిఘా న్యూస్):** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక టిడిపి కార్యాలయంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్టీఆర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకుడు కోటపాడు శివరామిరెడ్డి నాయకులు కార్యకర్తలు కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శివరామిరెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నతమైన నాయకుడు ఒక్క ఎన్టీఆర్ అని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీని ప్రవేశపెట్టి కేవలం 9 నెలలోనే అధికారంలోకి తెచ్చిన ఘనత ఒక్క ఎన్టీఆర్ కే దక్కిందని శివరామిరెడ్డి తెలిపారు. అనంతరం కోటపాడు శివరామిరెడ్డి నాయకులు కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు కోటపాడు శివరామిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, సురేష్ నాయుడు, డిష్ గోపాల్, నాగ కుళాయి, మంగలి శేఖర్, నరసయ్య, మద్దిలేటి, నాగేశ్వరరావు, పుల్లయ్య, కంభం రామయ్య, సురేష్, శీను, భాష, రామ్మోహన్, ఆఫీస్ గోపాల్, వడ్డే వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

### కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినందుకు కృతజ్ఞతలు



**వలిగొండ, మే 28(నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల కిసాన్ మోర్చా, మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు పండించే పంటల పైన మద్దతు ధర ప్రకటించినందుకుగాను ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ కి వలిగొండ మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్, బందారపు లింగస్వామి, బిజెపి జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ, కందుల తానేష, వలిగొండ మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కట్ట దానయ్య,వలిగొండ మండల బిజెపి నాయకులు మైసొల్ల రామ నర్సు, బచ్చుశ్రీనివాస్, లోడే లింగస్వామి గౌడ్, గంగాధర్ దయాకర్, పెన్నింటి నరేందర్ రెడ్డి, బొడిగె ఆనంద్, రాధారపు మల్లేశం, బైరు మల్లేశం, మందుల నాగరాజు, ఎదురుగట్ల వెంకటేశం, బుంగమట్ల మహేష్, అప్పి శెట్టి సంతోష్, కీర్తి వెంకటేశం, అమానగంటి శివకుమార్, జంగయ్య, రమేష్, శ్రీధర్ , రైతులు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**పెబ్బేరు, మే 28 (నిఘా న్యూస్):** మొదటి విడతలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ త్వరగా అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. బుధవారం పెబ్బేరు తహసిల్దార్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు, సీజనల్ వ్యాధులపై అప్రమత్తత, పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణపై సమీక్ష నిర్వహించారు.ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరు అయిన వాటిని త్వరగా గ్రౌండింగ్ అయ్యే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని మండల అభివృద్ధి అధికారులను ఆదేశించారు. అదే విధంగా ఇందిరమ్మ ఇళ్ల రెండవ విడత జాబితా పారదర్శకంగా ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. పెబ్బేరు వనపర్తి రోడ్డు విస్తరణపై చర్చిస్తూ రోడ్డు విస్తరణలో తొలగించాల్సిన ఇంటి నిర్మాణ యజమానులకు నోటీస్ లు జారీ చేసి నిర్మాణాలు తొలగించాలని, రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభం అయినందున దోమలు వ్యాప్తి చెంది సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంటుంది కాబట్టి ఫ్రైడే డ్రైడే, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అవగాహన కోసం గోడ పత్రికలు, కరదీపికలు ముద్రించి పంచాలని సూచించారు. తహసిల్దార్ ఎస్.మురళి, మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ రోజా తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ క్రైమ్స్ ఎసిపిగా సదయ్య



**వరంగల్ మే 28 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ నూతన ఏసిపిగా నియమించబడిన సదయ్య బుధవారం క్రైమ్ ఏసీపీగా బాధ్యతలు చేపట్టారు. సిఐడి విభాగంలో పనిచేస్తూ బదిలీపై వచ్చిన సదయ్య గతంలో వరంగల్ ఉమ్మడి జిల్లాలో వివిధ హోదాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తులపై సమీక్ష



**నిజాంపేట్, మే 28(నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల్ లెవెల్ కమిటీ టీం బ్యాంకు వాళ్ళు పంపిన లిస్టు నీ వెరిఫికేషన్ చేసి ఫైనల్ జాబితా క్షుణ్ణంగా పరిశీలన చేసి తుది జాబితాను పరిశీలన చేసిన ప్రత్యేక అధికారి అనిల్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాస్ అర్హులైనటువంటి వారికి జూన్ రెండున పత్రాలు ఇవ్వడం జరుగుతుందని అలాగే మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు బేస్మెంట్ పనులు ముగించుకొని ఇండ్లు మాత్రం హౌసింగ్ ఏఈ మార్కౌట్ ప్రకారం నిర్మించుకోవాలని నియమ నిబంధన మేరకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని సూచించారు. ఏ ఈ హౌసింగ్ మార్కౌట్ తర్వాత ఎవరైతే బేస్మెంట్ పనులు స్టార్ట్ చేస్తారో వారికే మంజూరు పత్రాలు ఇవ్వబడతాయి పేర్కొన్నారు. అలాగే లబ్ధిదారుడి అకౌంట్‌లో డబ్బులు జమ చేయబడుతుంది తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ సంగ్రామ్ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ ఐకెపి సిసి వీర చారి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మండలి చైర్మన్



**నాగార్జునసాగర్, మే 28 (నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనిలో గోదావర్తి రాజా ప్రసాద్ కుమారుడు నందకిషోర్ – శ్రావణి వివాహ కార్యక్రమంలో భాగంగా సోమవారం సత్యనారాయణ స్వామి వ్రతానికి ముఖ్య అతిథులుగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ జెడ్పిటిసి కర్ణాటక లింగారెడ్డి, తిరుమలగిరి సాగర్ మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**జిహెచ్ఎంసీ మేయర్ గద్వాలకు వినతి పత్రం**

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



**శేరిలింగంపల్లి, మే 28 (నిఘా న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని శేరిలింగంపల్లి డివిజన్ కు అభివృద్ధికి నిధులు కేటాయించాలని డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మిని జిహెచ్ఎంసి కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ జిహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ ని జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి డివిజన్ లోని వెజిటేబుల్ మార్కెట్ అభివృద్ధి, అలాగే డివిజన్ లోని పలు అభివృద్ధి పనులకు వినతిపత్రం అందజేయడం జరిగిందని. అందుకు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి పనులకు సాయిశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వీరేశం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ గురుకులం కోసం స్థల పరిశీలన

**జాయింట్ కలెక్టర్ అమిత్ నారాయణ**



**నాగార్జునసాగర్, మే 28 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యమిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు సంబంధించిన నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నిర్మించి తలపెట్టిన ఇంటిగ్రేటెడ్ గురుకుల నిర్మాణానికి కావలసిన స్థలాన్ని జాయింట్ కలెక్టర్ అమిత్ నారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు బీసీ గురుకుల పాఠశాల వెనుక రోడ్డులోని స్థలాన్ని , నాట్కో గృహ నిర్మాణ సముదాయం పక్కనే ఉన్న స్థలాన్ని కూడా పరిశీలించారు. వీరి వెంట డ్యామ్ ఈ.ఈ. మల్లికార్జునరావు, ఫారెస్ట్ రేంజర్ రాఘవేంద్రరావు, ఆర్.ఐ. శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గుబ్బల మంగమ్మ తల్లిని దర్శించుకున్న ఐటిడిఏ పిఓ రాహుల్

● కొండ రెడ్లకు మౌలిక వసతులు కల్పించి సంక్షేమానికి కృషి చేస్తాను ● 31పీఎం జన్మన్ పథకం కింద ఇంటింటి సర్వే






**అశ్వారావుపేట, మే 28 (నిఘా న్యూస్):** మారుమూల ప్రాంతాలలో నివసించే కొండ రెడ్ల గిరిజన కుటుంబాల సంక్షేమం కొరకు తప్పనిసరిగా మౌలిక వసతులు కల్పించి వారి సంక్షేమానికి కృషి చేస్తానని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. అశ్వారావుపేట మండలం, తిరుమల కుంట గ్రామములో బుధవారం కొండ రెడ్ల గిరిజనులను కలిసి వారికి కావలసిన మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండరెడ్ల గిరిజన కుటుంబాలకు తప్పనిసరిగా పీఎం జన్మన్ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తామని, సొంత స్థలము ఉన్న కొండరెడ్ల కుటుంబాలకు పీఎం జన్మన్ పథకం కింద ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారని, ఈనెల 31 వరకు సర్వే ఉంటుందని, వారంరోజుల్లో ప్రతి ఒక్క కొండ రేడ్ల కుటుంబాలకు శాంక్షన్ పత్రాలు ఇచ్చి మూడు నెలల్లో ఇండ్ల నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామని అన్నారు. నిరుద్యోగులైన కొండ రెడ్ల గిరిజన యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం కింద స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి రుణాలు అందేలా చూస్తామని, పోడు పట్టాలు ఉన్న కొండరెడ్ల గిరిజన రైతులకు ఇందిరా గిరి జలవికాసం పథకం ద్వారా బోరు మోటారు డ్రిప్ ఇరిగేషన్ కనెక్షన్లు ఇప్పించి ఆయిల్ ఫామ్స్, వెదురు, మునగ చెట్లు పెంపకం చేపడతామని, అంతర్ పంటలుగా పండ్లు కూరగాయలు ఇతర ఆకుకూరలకు సంబంధించిన పంటలు వేసుకోవచ్చని అన్నారు. కొండరెడ్ల విద్యార్థినీ విద్యార్థులకు తప్పనిసరిగా గురుకులంలో ఆశ్రమ పాఠశాలలో సీట్లు ఇప్పిస్తామని, డిగ్రీ, బీటెక్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఒక సంవత్సరం కాలేజీ ఫీజు లేదా లాప్టాప్ అందిస్తామని అన్నారు. మొదటి సంవత్సరం బీటెక్ చదువుతున్న ధనలక్ష్మికి సోమవారం నాడు లాప్టాప్ ఐటీడీఏ ద్వారా అందిస్తామని, నిరుద్యోగులైన కొండరెడ్ల యువతీ యువకులకు వారే సొంతంగా జీవనోపాధి పెంపొందించుకోవడానికి మహిళలకు కుట్టు శిక్షణలు, యువకులకు సెల్ఫోన్ రిపేర్లు, ఆడియో వీడియో శిక్షణలు యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా ఉచితంగా ఇప్పిస్తామని, ఎప్పుడైనా జాబ్ మేళాలు నిర్వహించదలచినప్పుడు తప్పనిసరిగా కొండరెడ్ల గ్రామాలలో తెలిసే విధంగా చర్యలు చేపడతామని నిరుద్యోగులైన యువతి, యువకులు తప్పనిసరిగా జాబ్ మేళాలో పాల్గొని ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని అన్నారు.

గ్రామములో మంచినీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని, కమ్యూనిటీ హాల్ కావాలని గ్రామస్తులు కోరగా ఏఈ ల ద్వారా సర్వే చేయించి దానికి సంబంధించిన ప్రతిపాదనలు తయారు చేయించి తప్పనిసరిగా గ్రామస్తులు కోరిన విధంగా సమస్యలు పరిష్కరిస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, అశ్వారావుపేట ఎంపీడీవో ప్రవీణ్,జేడీఎం హరికృష్ణ,హౌసింగ్ ఏఈ మదన్, తిరుమల కుంట పంచాయతీ సెక్రెటరీ కార్తీక్, పోతిరెడ్డిగూడెం వినాయకపురం పంచాయతీ సెక్రెటరీ సందీప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### గుబ్బల మంగమ్మ సేవలో ఐటిడిఏ అధికారి రాహుల్

అశ్వారావుపేట మండల సమీపంలోని ప్రసిద్ధిగాంచిన గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లిని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గ్రామస్తులతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ప్రశాంత వాతావరణంలో దర్శన భాగ్యం కల్పించిన ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు చెప్పారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మ హత్య



**శామీర్‌పేట, మే 28 (నిఘా న్యూస్):** జీవితపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అలియాబాద్ గ్రామ శివారు ప్రాంతంలో ఓ చెట్టుకు ఉరి తీసుకుని ఉండగా తన కుటుంబ సభ్యులు కొండి మౌనిక తెలిపిన ప్రకారం ఆమె తండ్రి కొండి మల్లేశ్(57) గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడు తున్నారు. మంగళవారం బయటికి వెళ్లి వస్తాను అని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయాడు.

ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో పరిసర ప్రాంతాల్లో రాత్రి మొత్తం వెతికారు. బుధవారం ఉదయం సుమారు 8:30 గంటలకు ఫిర్యాదురాలి కూతురు ఫోన్ చేసి, అలియాబాద్ నుంచి వెళ్లే దారిలో నయరా పెట్రోల్ పంప్ ఎదురుగా ఉన్న ఓపెన్ ప్లాట్‌లో వేపచెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆయన ఆత్మ హత్యకు పాల్పడి వేలాడుతున్నట్టు సమాచారాన్ని అందించింది. ఫిర్యాదురాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని తన భర్త మృతదేహాన్ని గుర్తించింది. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని చెట్టు నుంచి దింపినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. ఇట్టి విషయంలో శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

**ఆరోగ్యశాఖ మంత్రికి వినతి**



**అబ్దుల్లాపూర్‌మెట్, మే 28(నిఘా న్యూస్):** వికలాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను బుధవారం దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెలిమండ్ల గోవర్ధన్ మంత్రి నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ వికలాంగుల సదరం క్యాంపులు రంగారెడ్డి జిల్లా ఏరియా హాస్పిటల్ కొండాపూర్ , వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ లో గత 15 సంవత్సరాలుగా సదరం క్యాంపులు జరుగుతుండేవని కానీ ఇప్పుడు యుడి కార్డు సదరం ఇస్తామని ప్రకటించి ఐదు నెలలు గడుస్తున్నా ఇంతవరకు ఎటువంటి క్యాంపులు జరగడం లేదని అన్నారు. కొండాపూర్ హాస్పిటల్ ని తీసివేసి బదులుగా గాంధీ హాస్పిటల్ ని చేర్చడం జరిగిందని కొండాపూర్ హాస్పిటల్ పరిధిలో ఉన్న 8 మండలాల వికలాంగులు గాంధీ హాస్పిటల్ కు రావడానికి ట్రాఫిక్ సమస్య తీవ్ర ఇబ్బందికి గురిచేస్తుందని అన్నారు. కనుక కొండాపూర్ హాస్పిటల్ లోనే వికలాంగుల సదరం క్యాంపులను యథావిధిగా కొనసాగించాలని వచ్చేవారం నుండి క్యాంపులు జరిపించాలని మంత్రిని కోరారు . కొండాపూర్ హాస్పిటల్ లోనే క్యాంపులు జరిగే విధంగా అధికారులతో మాట్లాడుతానని మంత్రి సానుకూలంగా స్పందించినటు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సమైక్య అధ్యక్షులు వి.నరసింహ చారి, వివిధ సంఘాల నాయకులు సురేష్, ప్రణీత్ సింగ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు




**యాదగిరిగుట్ట, మే 28 (నిఘా న్యూస్):** విశ్వవిఖ్యాత నట సారభౌమరులు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఎన్టీ రామారావు 102వ జయంతి సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ఆలేరు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రేగుబాలా నరసయ్య ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండల పార్టీ పట్టణ పార్టీ తెలుగుదేశం పార్టీ శ్రేణులు అభిమానులు కార్యకర్తలు సమక్షంలో ఎన్టీరామారావు 102వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రేగు బాల నరసయ్య మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయాన్ని పిలుపుతో స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి మొట్ట మొదటిగా ముఖ్యమంత్రిగా రెండు రూపాయల కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టిన దేశ చరిత్రలోని నిలిచిపోయారు ఎన్టీ రామారావు దక్కిందని అన్నారు. తెలుగు రాష్ట్ర ప్రజలలో తెలుగు ప్రజలకు మనోధైర్యం కల్పించే నాయకుడు ఎన్టీ రామారావు ప్రజలకు తెలియజేశారని అన్నారు. ఆయన స్ఫూర్తి ప్రజలకు ఎప్పుడు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ అని బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం పార్టీని స్థాపించి విద్యా వైద్య రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు,మచ్చ నరసింహ గౌడ్ ముక్కెర్ల,శ్రీశైలం యాదవ్ శ్రీనివాస్ గౌడ్,కళ్లెం బాబురావు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చేప పిల్లల బదులు నగదు బదిలీ చేయాలి

**జూన్ 10న జరుగు ధర్నాను జయప్రదం చేయండి**

**మత్స్య కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ తీర్మానం**



**పెబ్బేరు, మే 28 (నిఘా న్యూస్):** తెలంగాణ మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు జి.బాలయ్య అధ్యక్షతన బుధవారం పెబ్బేరు మండల కేంద్రంలో మత్స్య సహకార సంఘం భవనంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బాలయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలు ఇచ్చేది. నాటి చేప పిల్లలు నాణ్యతమైనవి కాకుండా ఉండడం వలన చేప పెరగకపోవడం వలన ప్రతి మత్స్యకార సొసైటీ మత్స్యకారులు లక్షల రూపాయలు నష్టపోయారు. అంతేకాకుండా ప్రభుత్వం కేటాయించిన కోట్ల రూపాయలు మధ్య దళారీ టెండర్ల మూలంగా ప్రభుత్వ ఖజానాకు గండి పడింది. కాబట్టి ఇప్పటి ప్రభుత్వం ప్రతి మత్స్య సహకార సంఘాలకు, చేప పిల్లల బదులు ప్రతి మత్స్య సొసైటీకి పది లక్షల రూపాయలకు తగ్గకుండా నగదు బదిలీ చేయాలని ఇతర వృత్తిదారుల మాదిరిగానే 50 సంవత్సరాలు నిండిన ప్రతి మత్స్య కారులు మత్స్య కార్మికునికి నెలకు ఐదు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలి , భూమిలేని మత్స్యకారులకు మత్స్యబంధువు కింద ఎకరాకు 15 వేల రూపాయల చొప్పున ఇవ్వాలి, మత్స్యకారులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని, మత్స్య కారులు మత్స్య కార్మికులు చనిపోతే మత్స్య బీమా పథకం కింద 10 లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లాలో ఉన్న చెరువులు, కుంటల సిక్కెం భూములతో సహా ధనికుల కబ్జాలకు గురి చేస్తున్నారు. ఇట్టి వాటిని అరికట్టుటకు ప్రతి చెరువును రీ సర్వే చేసి హద్దులు ఏర్పరచాలని, స్థానిక మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంఘం ఆధ్వర్యంలో జూన్ 10వ తేదీన వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమంలో మత్స్యకారులు వందలాదిమంది ధర్నా లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.నిరంజన్,సహాయ కార్యదర్శి జి.మహేష్, జిల్లా కమిటీ సభ్యులు కురుమూర్తి, కే.ఆనంద్, నారాయణ, రాముడు, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**తిరుపతి, మే 28 (నిఘా న్యూస్):** తిరుపతిలో ఘనంగా నందమూరి తారకరామారావు 102 వ జయంతి సందర్భంగా తిరుపతి పార్లమెంట్ కార్యాలయంలో తిరుపతి టిడిపి పార్లమెంటు అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ జి.నరసింహ యాదవ్ ఆదేశాల మేరకు స్వర్గీయ నందమూరి తారక రామారావుకి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది, అలాగే 102వ జయంతి సందర్భంగా ఆయన సేవలు, ధైర్యం ప్రజాసేవలను స్మరించుకుంటూ 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి, ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రత్యామ్నాయంగా మారారు. 1983లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించి, ఎన్.టి.ఆర్, తెలుగు చలనచిత్ర నటుడిగా ఆంధ్రప్రదేశ్ మొదటి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఆయన పాలనలో అందరికీ సంక్షేమం లక్ష్యంగా ఉన్న కార్యక్రమాలు అమలయ్యాయి. ముఖ్యంగా రూ. 2 కిలో బియ్యం, ప్రక్క గృహల నిర్మాణం, పేదలకు ప్రభుత్వం పథకాలు చేరువ చేయడం బిసి లకు రాజకీయంగా ప్రాధాన్యత తిరుపతి లో స్విమ్స్ హాస్పిటల్ బర్డ్ హాస్పిటల్ మహిళా విశ్వవిద్యాలయం మహిళా ప్రాంగణం తెలుగు గంగ ఆనేక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి .అన్న పరిపాలన ఒక స్వర్ణయుగం అని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా నాయకులు యశ్వంత్ రెడ్డి, రవిశంకర్ యాదవ్, రాజయ్య, యూనిట్ ఇంచార్జ్ రామా యాదవ్, ముని రామయ్య, రమణ, టిఎన్టియుసి నాయకులు నాని మిత్రబృందం, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు అవార్డుల ప్రధానం

**సీఎం రేవంత్ రెడ్డితో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు**



**వరంగల్, మే 28 ( నిఘా న్యూస్):** హైదరాబాద్ బంజారాహిల్స్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఐఐటీ, ఎన్ఐటి, నీట్, ఎస్ఎస్సి, ఐపీఈ, స్పోర్ట్స్ లో ఉత్తమ మార్కుల సాధించిన గురుకుల విద్యార్థులకు అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రవాణా బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే నాగరాజు సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి ఉత్తమ మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులకు లాప్టాప్స్, క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను, ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు అధికారులు విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**ఆలేరు, మే 28 (నిఘా న్యూస్):** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి పద్మభూషణ్ అవార్డు గ్రహీత నటసార్వ బౌమరుడు నందమూరి తారక రామారావు 102 వ, జయంతి సందర్భంగా ఈరోజు ఆలేరు పట్టణ కేంద్రం కేంద్రంలోని రైల్వే గేట్ చౌరస్తా వద్ద ఆలేరు పట్టణ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎన్.టి.రామారావు చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రజలలో గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిందని ఆకలితో అల్లాడిపోతుంటే ప్రజలను చూడలేక వారికి పౌరసరఫరాల శాఖ నుండి ప్రవేశపెట్టారు. అందుబాటులో ఉండడానికి మండల వ్యవస్థ ఏర్పాటు పటేల్ పట్వారి వ్యవస్థ రద్దుచేసి తెలుగు ప్రజల మనోధైర్యాన్ని ఆత్మగౌరాన్ని దేశ రాజధానిలో సమున్నతంగా నిలబెట్టిన పేద ప్రజల దైవమని ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ పార్టీ అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ నాయకులు మల్రెడ్డి సామ్ రెడ్డి రాచర్ల నర్సింలు టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్ పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డమాను వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహానాడు తరలిన టిడిపి నాయకులు



**బెల్లంకొండ, మే 28 (నిఘా న్యూస్):** కడపలో జరుగుతున్న 43వ మహానాడుకు తెలుగుదేశం పార్టీ మైనారిటీ ప్రధాన కార్యదర్శి పిఎస్కే మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు తరలి వెళ్లారు. గ్రామ సర్పంచ్ జ్యోతి సముద్రం, తమ్మిశెట్టి సత్యనారాయణ ,నిడమనూరి పిచ్చయ్య, జబ్బర్, బూరే సైద, పవన్ కుమార్ నాయక్ పి ఎస్ కే రసూల్ తదితరులు మహానాడుకు తరలివెళ్లారు.

# అశోక్ నగర్ నాలా పూడికతీత పనులు ప్రారంభం



**ముషీరాబాద్, మే 28 (నిఘాన్యూస్):** గాంధీనగర్ డివిజన్ అశోక్ నగర్ లోని స్ట్రీట్ నెంబర్ 2 వద్ద జీహెచ్ ఎంసీ ఇంజనీరింగ్ సిబ్బంది నిర్వహిస్తున్న డి సిల్టింగ్ పనులను డివిజన్ కార్పొరేటర్ పావని, ఇంజనీరింగ్ అధికారులు అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్ బీజేపీ నేతలతో కలిసి పర్యవేక్షించారు. రానున్న వర్షా కాలం దృష్ట్యా నాలా ద్వారా లోతట్టు ప్రాంతాల లోకి వరద నీరు చేరకుండా నాలాలో పేరుకుపోయిన చెత్త చెదారం, మట్టిని తొలగించేందుకు డిసిల్టింగ్ పనులు కొనసాగుతున్నాయని,వర్షాల వల్ల వరద ప్రవాహంతో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పనులు జరిగేలా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్,సీనియర్ నాయకులు శ్రీకాంత్,నర్సింగ్ రావు,ఆనంద్ రావు,సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పస్వామిని దర్శించుకున్న బీర్ల



**రాజపేట, మే 28 (నిఘా న్యూస్):** రాజపేట మండలం మండల కేంద్రంలోని చల్లూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీరప్ప స్వామి, కామవతి దేవి చౌడమ్మ తల్లి పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అమ్మవారిని బీరప్ప దేవాలయం దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో,డిసిసి అధ్యక్షులు, అధ్యక్షులు అండేం సంజీవరెడ్డి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మదర్ సన్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ,అధ్యక్షులు నెమలి మహేందర్ గౌడ్ ఓబీసీ సెల్ రాజంపేట మండలం అధ్యక్షులు బొంతు సుధాకర్ దిద్దిగా రమేష్ బాల మల్లయ్య కుల పెద్దలు మీస బాలయ్య మీస కృష్ణ మీస కరుణాకర్ చేకూరు గౌడయ్య కంట శ్రీహరి గుంట శ్రీరాములు గుంటి భగవంతుడు చాలా బంగారి కొండపాక మధు తదితరులు పాల్గొన్నారు గొల్ల కురుమస్తులు ఘన స్వాగతం పలికి ఎమ్మెల్యే బీర్లయలకు శాలువాతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు జిల్లా మండల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడు సభలో తిరుపతి నేతలు

## ఎన్టీఆర్‌కు నాయకుల నివాళులు



**తిరుపతి, మే 28(నిఘా న్యూస్):** కడప జిల్లాలో గత రెండు రోజులుగా జరుగుతున్న మహానాడు సభా కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు వేలూరు జగన్నాథం తన మిత్ర బృందంతో కలిసి తెలుగు సినీ పరిశ్రమ లో ప్రముఖ నటుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు పుట్టినరోజు సందర్భంగా జోహార్ ఎన్టీఆర్ జోహార్ అంటూ నినాదాలతో ఎన్టీఆర్ జన్మదిన అమరహే, ఎన్టీఆర్ జన్మదిన అమరహే అంటూ ఎన్టీఆర్ గురించి స్మరించుకుంటూ నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు జగన్నాథం, కుప్పం, మదనపల్లె, చిత్తూరు, తిరుపతి ప్రాంతాల నుంచి వచ్చిన తన మిత్రబృందం మదనపల్లి రాజశేఖర్, సంచారజాతుల నాయకులు పూసల రవి, నియోజకవర్గ రాంపురం మండల టిడిపి అధ్యక్షులు ఆనంద రెడ్డి, రామప్ప, శ్రావణ్, సుబ్రహ్మణ్యం, మోహన్ బాబు, జయప్ప తదితరులు పాల్గొన్నారని ఆ ప్రకటనలో తెలిపారు.

# రాజ్యసభ సభ్యుడిగా పాక ప్రమాణ స్వీకారం



**న్యూఢిల్లీ మే28 (నిఘా న్యూస్)** రాజ్యసభ సభ్యుడిగా బిజెపికి చెందిన పాక వెంకట సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం మధ్యాహ్నం సత్యనారాయణ చేత ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ దన్‌ఖడ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్, ఎంపీ లక్ష్మణ్, ఏపీ మంత్రి సత్య కుమార్ హాజరయ్యారు. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఖాళీ స్థానానికి పాక సత్యనారాయణ అభ్యర్థిని బీజేపీ ప్రకటించింది. ఏపీ నుంచి బీజేపీ ఎంపీగా పాక ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏప్రిల్ 2028 వరకు సత్యనారాయణ పదవిలో కొనసాగనున్నారు. 2018 నుంచి 2021 వరకు బీజేపీ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడిగా పాక సత్యనారాయణ పనిచేశారు. ప్రస్తుతం ఆయన బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు. ఇక విజయ సాయిరెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి కూటమి ప్రభుత్వం పాక సత్యనారాయణను నామినేట్ చేసింది. 2025, మే 6న ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ క్రమంలో ఈరోజు రాజ్యసభ సభ్యుడిగా పాక సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు.

# ఎన్‌సిసి శిక్షణతో బహుళ ప్రయోజనాలు



## కమాండర్ కల్నల్ సతీందర్ దహియ

**రామచంద్రపురం, మే 28 (నిఘా న్యూస్):** విద్యార్థులు ఎన్.సి.సి శిక్షణ పొందడం వల్ల, విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ పొందడంతో పాటు బహుళ ప్రయోజనాలను పొందవచ్చని ఎన్.సి.సి గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దహియ అన్నారు. బుధవారం మండలంలోని సి రామాపురం గ్రామంలోని వెరిటాస్ సైనిక స్కూల్ ఆవరణంలో 11ఎయిర్ స్క్వాడ్రన్ (టెక్నికల్) ఎన్‌సీసీ తిరుపతి గ్రూప్ ప్రధాన కార్యాలయాల ఆధ్వర్యంలో కంబైన్డ్ వార్షిక శిక్షణ శిబిరాలను నిర్వహించారు. గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దహియ, ట్రైనింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ సందీప్ శంకర్‌లు వారు ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్‌సిసి క్యాడెట్లను ఉద్దేశించి గ్రూప్ కమాండర్ కల్నల్ సతీందర్ దహియ మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణతో సి సర్టిఫికెట్ పొందితే దేశ రక్షణ విభాగాలైన ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ నందు ఉద్యోగాలను సులభతరంగా పొందవచ్చు అన్నారు. ట్రైనింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ సందీప్ శంకర్ మాట్లాడుతూ ఎన్సిసి శిక్షణ పొందడం వల్ల క్యాడెట్లు యూనిటీ, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్యాంప్ కమాండర్ కెప్టెన్ రాజగోపాల్ జగదీష్ ఆత్రే మాట్లాడుతూ విద్యార్థులకు శిక్షణ శిబిరంలో నైతిక విలువలతో కూడిన శిక్షణను అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థినీ, విద్యార్థులు ఎన్.సి.సి శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారుఅనంతరం ఆర్మీ, ఎయిర్ వింగ్ విభాగాలలో క్యాడెట్లకు ఇస్తున్న శిక్షణను వారు ప్రత్యేకంగా పరిశీలించారు. విద్యార్థులకు శిక్షణ శిబిరంలో భోజన వసతులు, శిక్షణలో ఇబ్బందులు ఏమైనా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. వెరిటాస్ సైనిక పాఠశాల ఆవరణంలో ఎన్సిసి శిక్షణా తరగతులు అద్భుతంగా నిర్వహిస్తున్నారని సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ క్యాం కమాండర్ శ్రీనివాసులు, క్యాంపు పర్యవేక్షకులు కే గుణశేఖర్, సీనియర్ ఏఎన్ఓలు ఉదయ్, రాజశేఖర్, ఎన్ సి సి క్యాడెట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



## హాజరైన పిఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి

**మేడిపల్లి, మే 28 (నిఘా న్యూస్):** హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆధ్వర్యంలో కాచవాని సింగారంలో రక్తదాన శిబిరంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రక్తదాన శిబిరం, అవయవదాన శిబిరం కాచవాని సింగారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా నిర్వహించ బడింది. ఈ శిబిరం రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో, హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆధ్వర్యంలో, యువతలో సేవా స్ఫూర్తిని పెంపొందించడంకోసం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తుంగతుర్తి మాట్లాడుతూ సమాజానికి మనం ఇచ్చే ఉత్తమమైన కానుక రక్తదానం, అవయవదానం అని అన్నారు. మన సన్నిహితులు గానీ, తెలియని వారు గానీ ఓ ప్రమాదంలో ప్రాణాలతో పోరాడుతున్నప్పుడు మన ఇచ్చిన రక్తం లేదా అవయవం వారి జీవితాన్ని నిలుపుతుందన్నారు. ఇది కేవలం దానం కాదు,ఇది ఓ జీవితం పునరుద్ధానమన్నారు.

యువతలో సేవా స్ఫూర్తిని నింపడమే ఈ కార్యక్రమాల ఉద్దేశ్యమన్నారు. రెడ్ క్రాస్ సంస్థతో కలిసి ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి వందల మందికి మార్గదర్శకంగా నిలబడాలన్నారు. ఈ సందర్భంగా ఆయన రెడ్ క్రాస్ బృందానికి, హైదరాబాద్ యూత్ అసెంబ్లీ ఆర్గనైజేషన్‌కు, గ్రామపంచాయతీకి, గ్రామ యువతకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఎండు గంజాయి విక్రయిస్తున్న నిందితుల అరెస్ట్

## 13.541కిలోల ఎండు గంజాయి, కారు నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం



**ఉప్పల్, మే 28 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి డిపి ఈవో సూచనల మేరకు మల్కాజిగిరి ఏ ఈ ఎస్ పర్యవేక్షణలో బుధవారం ఉప్పల్ ఎస్ హెచ్ ఓ సిబ్బందితో కలిసి మల్లాపూర్, నాచారం ఉప్పల్ పరిసర ప్రాంతలో అక్రమంగా ఎండు గంజాయి రవాణా, అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు నలుగురు వ్యక్తి లను ఇండస్ట్రియల్ ఏరియా మల్లాపూర్ లో పట్టుకున్నారు. కరీంనగర్ జిల్లాకు చెందిన పరకాల వినయ్, నేరెళ్ళ సనీల గౌడ్, యాదగిరిగుట్ట జిల్లా స్వర్గం అమరనాథ్, పానుగంటి నిఖిల్ కుమార్ వద్ద నుంచి 13.541 కిలోల గంజాయి, 4సెల్ ఫోన్లు, మారుతీ డిజిర్ టీఎస్ 04 ఈ యు 8620 స్వాధీనం చేసుకుని వారి పై కేసు నమోదు చేశారు. నిందితులు పరకాల వినయ్ నేరెళ్ల సనిలా గౌడ్‌లు ఒరిస్సా రాష్ట్రంలోని మల్కన్‌గిరి నుండి కిలోకు మూడు వేల చొప్పున ఎండు గంజాయిని తెచ్చి అమర్నాథ్, నిఖిల్ కుమార్ లకు 10వేల చొప్పున అమ్ముతున్నారు. వారు ఎండు గంజాయిని కొని అవసరమైన వారికి ఎక్కువ ధరలకు చిన్న ప్యాకెట్లుగా చేసి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నారు. కేసులు ఛేదించిన వారిలో బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, శ్రీనివాసులు, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్,. పి. నరేష్ రెడ్డి, ఎక్సైజ్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# రేషన్ డీలర్లకు అవగాహన సదస్సు

## తాహసిల్దార్ అఫ్రిపున్నిసా బేగం



**బెల్లంకొండ, మే 28 (నిఘా న్యూస్):** పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు బెల్లంకొండ మండల పరిధిలోని రేషన్ డీలర్లకు బుధవారం సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో డీలర్లు అందరికి మండల స్థానిక తహశీల్దార్ అఫ్రిపున్నిసా బేగం ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు జూన్ నెల నుండి 1వ తారీఖున కార్డుదారులకు రేషన్ సరుకులు రేషన్ షాపు వద్ద పంపిణీ చేయుటకు నిర్ణయించినదని, రేషన్ షాప్ వద్ద సరుకులు పంపిణీ విషయం ప్రతి ఒక్క కార్డుదారునికి తెలిసే విధంగా పబ్లిసిటీ చేయవలెనని, ప్రతి నెల ఒకటో తారీకు నుండి 15వ తారీకు వరకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు మరియు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు రేషన్ డీలరు రేషన్ షాపు వద్ద అందుబాటులో ఉండి సరుకులు పంపిణీ చేయవలెనని,65 సంవత్సరాలు పై బడిన మరియు వికలాంగుల జాబితా తీసుకొని వారికి ప్రతీ నెలా 1వ తేదీ నుండి 5వ తేదీ లోపు నిత్యవసర సరుకులు వారి ఇంటి వద్దకే చేరవేయాలని, షాపులు వద్ద కార్డుదారులకు ఇబ్బంది లేకుండా కుర్చీలు వాటర్ సదుపాయం ఏర్పాటు చేయాలని, రేషన్ షాపులు పరిశుభ్రంగా ఉండవలెనని, ప్రతి డీలర్ విధిగా రికార్డుల్లో నమోదు చేసి స్టాక్ బోర్డులు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా ఉండాలని సూచించారు.



నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామ నివాసి ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాంపస్ హాస్టల్ కి చీఫ్ వార్డెన్ గా మేడి శ్రీనివాస్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబంలో చివరి వారైన శ్రీనివాస్ చీఫ్ వార్డెన్‌గా ఎంపికవ్వడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

- చిట్యాల, మే 28 (నిఘా న్యూస్):



ఆత్మకూరు మండలంలో పెంచికలపేట గ్రామానికి చెందిన కందకట్ల శంకరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా తెలుసుకొన్న బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతికి సంబంధించిన కారణాలు తెలుసుకొని వారి కుటుంబసభ్యులకు సంతాపం తెలియజేసి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల రవి మాజీ అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఏదులాపురం శ్రవణ్ కుమార్ బయ్య పైడి మాజీ ఎంపిటిసి మానగాని శంకర్ పోరెడ్డి ప్రదీప్ రెడ్డి పూజారి రవీందర్ పీసాల సాంబయ్య అల్లే మహేందర్ చేనేత సెల్ మండల కన్వీనర్ కందకట్ల సదానందం యాద కుమార్ కోరె కుమారస్వామి మూరె రాజేశ్వరరావు బొల్లికొండ వెంకటేశ్వర్లు మంగ మల్లికార్జున్ కార్యకర్తలు మృతుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

- వరంగల్, మే 28 (నిఘా న్యూస్):

# ఎన్టీఆర్ నుంచి ప్రేరణ పొందాను : మోడీ



**న్యూఢిల్లీ మే28 (నిఘా న్యూస్)** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు, దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటున్నారని చెప్పారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు.

# ఎస్‌బి గా రాములు పద్నాలుగేళ్ల సేవలు

## ఘన సన్మానం చేసిన పోలీసు అధికారులు సిబ్బంది



**ముషీరాబాద్, 28 మే (నిఘా న్యూస్):** కే.రాములు పదోతరగతి 1986 లో పూర్తి చేస్తూ పై చదువులు చదువుతూనే పోలీస్ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకొని 1990 వ బ్యాచ్ లో నియమితులై ఎన్నో ఒడి దుడుకులతో ఒక పోలీస్ ఆఫీసర్ గా నిజాయితీ,నిబద్ధత తో రాష్ట్రానికి సేవలందిస్తూ వస్తున్న క్రమంలో ఒక్క స్పెషల్ బ్రాంచ్ పోలీస్ అధికారిగా పద్నాలుగేళ్ల నిరంతరాయంగా మధ్యమండల జోన్ లో సేవలందిస్తూ వస్తున్న క్రమంలో ఎట్టకేలకు రాములు సేవలను గుర్తించిన ఉన్నతాధికారులు అతనికి ఉన్నత స్థాయి పదవికి అర్హుడిగా నియమించారు. అదే క్రమంలో బుధవారం డీ.సీ.పీ మధ్యమండలము బషీర్బాగ్ లో ఎస్.బి అడిషనల్ డీ.సీ.పీ రాంరెడ్డి, సెంట్రల్ జోన్ ఎసిపి రాజు ఆధ్వర్యంలో రాములును సగర్వంగా సన్మానించారు. అనంతరం ఎస్ బి అడిషనల్ డీ సీ పీ మాట్లాడుతూ రాములు గతంలో అందించిన సేవలను వివరిస్తూ ముషీరాబాద్ నియోజకవర్గంలో గత కొన్ని సంవత్సరాలుగా,నిజాయితీ నిఖార్సుగా పనిచేసిన తీరును పొగడ్తలతో వివరిస్తూ ఇక ముందు కూడా పోస్టింగ్ అయ్యే పోలిస్టేషన్‌లో కూడా ఇలాగే విధులు నిర్వహించాలని కోరుతూ ఆశీర్వదించారు. త్వరలో సెంట్రల్ జోన్ లో ఎక్కడైనా సేవలందించే అవకాశం ఉంటుందని కొనియాడుతూ కే రాములు కు అభినందనలు తెలియజేశారు.

# నేడు ఎక్సైజ్ ఆఫీస్‌లో వాహనాల వేలం

**ఇల్లందు మే, 28 (నిఘా న్యూస్):** వివిధ కేసులలో సీజ్ చేసిన వాహనాలను గురువారం 29తారీకు ఉదయం 11 గంటలకు, ఎక్సైజ్ ఆఫీస్ నందు 3 ఆటోలు,2 కార్లు, 9ద్విచక్ర వాహనాలు, మొత్తం 14 వాహనాలు వేలంలో ఉండునట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు. వారి ఆధార్ కార్డు పాస్ పోర్ట్ తో పాల్గొనాలని తెలిపారు.

# తడిసి మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

- 2,80,751.120 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 55,855 మంది రైతులకు 520.25 కోట్లు రైతుల ఖాతాల్లో జమ
- 186 కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ పూర్తి



**మనోహరాబాద్, మే 28 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం దండుపల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ధాన్యం కొనుగోలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దండుపల్లి కొనుగోలు కేంద్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ తుదిదశలో ఉన్నందున త్వరితగతిన కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు పూర్తి చేసి మిల్లుకు ధాన్యం తరలించాలని నిర్వహకులను ఆదేశించారు. ఇప్పటివరకు దండుపల్లి సెంటర్ లో 214 రైతుల నుండి 963.000 మెట్రక్ టన్నుల ధాన్యము కొనుగోలు చేయడం జరిగిందని వివరించారు. గత రబీ 2024-25 సీజన్లో 2,53,336.240 మెట్రక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 50,514 మంది రైతులకు 436.51 కోట్లు చెల్లించడం జరిగిందన్నారు.

ఈ యాసంగి 2025-26 లో ఇప్పటివరకు రైతుల నుండి 2,80,751.120 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 55,855 మంది రైతులకు 520.25 కోట్లు చెల్లించడం జరిగిందని వెల్లడించారు. ఈ సందర్భంగా ట్యాబు ఎంట్రీ 100 శాతం పూర్తి చేసి రైతుల ఖాతాలో పూర్తి డబ్బులు జమ చేయాలని నిర్వాహకులను ఆదేశించారు. ప్రస్తుతము ధాన్యం కొనుగోళ్ళు ముమ్మరముగా జరుగుచున్నవని సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో మిగిలి ఉన్న ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు పూర్తిచేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. మెదక్ జిల్లా నుండి సిద్ధిపేట జిల్లాకు 54 వేల మెట్రిక్ టన్నుల, ధాన్యం తరలింపుకు ఆర్డర్ వచ్చిందని తెలిపారు. కమీషనర్ సివిల్ సప్లీస్, హైదరాబాద్ వేగవంతగా మిగిలిన ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసి, మిల్లులకు తరలించి ధాన్య సేకరణ ప్రక్రియ ముగించాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు, పండించిన ప్రతి ధాన్యం గింజ ప్రభుత్వము కొనుగోలు చేస్తుందని, అకాల వర్షాలకు రైతులు అధైర్య పడవద్దని, ప్రతి రైతు పండిచిన ప్రతీ ధాన్యం గింజ కొనుగోలు పూర్తి చేసే వరకు ప్రతి సెంటర్ పనిచేస్తుందని జిల్లా రైతాంగానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట సంబంధిత కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.



## మొక్కలతోనే పదిలంగా మానవాళి ఆరోగ్యం

### సీనియర్ ఆయుర్వేదం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు

**కింగ్‌కోటి, మే 28 (నిఘా న్యూస్):** మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తేనే, మొక్కలు వృక్షాలుగా మారి మానవాళికి ప్రాణవాయువును అందిస్తాయని సీనియర్ ఆయుర్వేదం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని రెండవ రోజు హరిత యోగ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కింగ్ కోటి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ తో కలిసి నగరంలోని ప్రభుత్వ పాలీ క్లినిక్ ఆయుర్వేదం కింగ్ కోటి ఆసుపత్రి ఆవరణలో, హైదరాబాద్ జిల్లా కింగ్ కోటి ఆసుపత్రి ఆవరణలో, కింగ్ కోటి బస్టాండ్ లో మొక్కలను నాటడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా జూన్ నెల 21వ తేదీన నిర్వహించే యోగా డేను పురస్కరించుకుని గోడ పత్రికను ఆవిష్కరించడం జరిగిందని వెల్లడించారు. జన సమూహం ఉండే చోట్లలో గోడలకు గోడ పత్రికలను అతికించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ సాధన, డాక్టర్ సంతోష్ బాబు, ఫార్మసిస్ట్ జే. సంధ్య, జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బంది, యోగా శిక్షకులు, నరేష్, ప్రియాంక, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు నివాళులు అర్పించిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మౌలాలి, మే 28 (నిఘా న్యూస్):** దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 102వ జయంతి సందర్భంగా కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ హెచ్ బీ కాలని ప్రధాన కూడలిలో గల ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్టీఆర్ యుగపురుషుడని, తెలుగు రాష్ట్రాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు మరువలేనివి అని, ప్రతి పేద కుటుంబంలో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. ఏ మనిషి అయిన విజయ పథంలో నడవాలంటే అకుంఠితదీక్ష ఉండాలనీ, ఆయన మాటల్లో చెప్ప డమే కాకుండా చేతలతో చేసి చూపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. అనంతరం అన్నదానం ప్రారంభించారు. నందమూరి తారక రామా రావు అన్నదాన ట్రస్టు అన్నదానం 2,500 మందికి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, ఉమా మహేశ్వర రావు, వంజరి ప్రవీణ్ కరిపే, వీరభద్రరావు అమర కుమార్, సురేందర్, సాంబశివరావు, నరసింహ రావు, సురేష్, సాయి సుధీర్, మల్లేశ్ గౌడ్, సాయి కుమార్, పూస రమేష్, దండెం నరేందర్ వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పంటనష్టపోయిన రైతులకు ఊరట

### పరిహారాన్ని ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం

**హైదరాబాద్,మే28(నిఘా న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధులను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల వడగంట్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.

## 4కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం,మే28(నిఘా న్యూస్):** తెలంగాణలో డ్రగ్స్, గంజా యిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా.. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉంది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. వీటి రవాణా మాత్రం ఆగడంలేదు. ఈజీ మనీకి అలవాటు పడ్డ వారు గంజాయిని రవాణా చేస్తున్నారు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది. పక్కా సమాచారంతో బుధవారం జూలూరుపాడు మండలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి 8.30 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. అనంతరం తొమ్మిది మంది సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి ధర మార్కెట్ లో రూ.4 కోట్లకు పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు. గంజాయి ముఠాపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ముషీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ దాడులు



**ముషీరాబాద్, 28 (నిఘా న్యూస్):** మండల కార్యాలయంలో ఏసీబీ దాడి జరిగిన విషయం విదితమే. వివరాల్లోకి వెళితే బాధితుడు రామకృష్ణ అనే వ్యక్తి క్యాటరింగ్ లో చిన్నకారి ఉద్యోగి ఐతే తన అవసర నిమిత్తం ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం ఆర్,ఐ మహేశ్ ను సంప్రదించగా లక్ష ముప్పై వేలు లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ అట్టి సమాచారాన్ని ఏసీబీ అధికారులకు అందజేసిన బాధితుడు రామక్రిష్ణ. అనంతరం వారి సూచనల మేరకు బుధవారం మండల కార్యాలయానికి వచ్చిన బాధితుడు ఆర్,ఐ ను సంప్రదించే సమయంలో తనతోపాటు వచ్చిన ఏసీబీ అధికారులు వేచియుండగా బాధితుడు రామక్రిష్ణ ఆర్, ఐ మహేశ్ ను సంప్రదించి మండల కార్యాలయంలో మొదటి అంతస్తులో ఉన్న తన వద్దకు వెళ్లగా ఆర్,ఐ మహేశ్ బాధితుడగు రామక్రిష్ణ ను డబ్బులు తీసుకోనీ వచ్చావా అని అడగ్గా తెస్తే అతని కుర్చీ పక్కనే ఉన్న బుక్స్‌లో పెట్టాలని సూచించగా అప్పటికే నిఘా పెట్టిన ఎ,సి,బి అధికారులు గమనించి తక్షణమే ఆర్ ఐ మహేశ్ ను అదుపులో తీసుకొని విచారించి బుక్స్‌లో పెట్టిన డబ్బులను అతని ద్వారా లెక్కించగా నగదు ఇరవై ఐదు వేల రూపాయలు లభ్యం కావడంతో రెడ్ హ్యాండెడ్ గా ఆర్ ఐ మహేశ్ ను అదుపులోకి తీసుకొని, అక్కడే ఉన్న యం ఆర్ ఓ రాణప్రతాప్ సింగ్ కు సమాచారం అందజేసి అతని సమక్షంలో వివరాలు సేకరించి అనంతరం ఆర్ఐ మహేశ్‌పై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పి తదనంతరం మీడియా సమావేశం ఏర్పర్పాటు చేసిన యాంటీ కరప్షన్ డీ,సీ,పీ శ్రీధర్ మాట్లాడుతూ ఆర్ ఐ మహేశ్ పై చట్టపరంగా చర్యలు చేపడుతున్నట్లు అలాగే మహేష్ నివాసంలో కూడా క్షుణ్ణంగా సోదాలు నిర్వహిస్తామని చెప్తూ ఇలాంటి వారిపై కఠినంగా వ్యవహరించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అలాగే మండల రెవెన్యూ కార్యాలయంలో ఇంకముందు ఏ అధికారి అయినా ప్రజాసేవలో నిమిత్తం సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతూ డబ్బులు అడిగితే తక్షణమే ఎ,సి,బి అధికారులను సంప్రదించాలని కోరారు.

## మూసారాంబాగ్ బ్రిడ్జి పనులను పరిశీలించిన కలెక్టర్



**అంబర్‌పేట, మే 28(నిఘా న్యూస్)** అంబర్ పేట అలీకేఫ్ వద్ద నిర్మిస్తున్న మూసారాంబాగ్ హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ ముకుందరెడ్డి, జీహెచ్ఎంసీ ప్రాజెక్టు సీఈ(ఈఎన్సీ) భాస్కర్ రెడ్డి లు బుధవారం పరిశీలించారు. ప్రధానంగా బ్రిడ్జి నిర్మాణంలో అడ్డంకిగా మారిన ప్రాపర్టీలు, స్థలాల అక్విజేషన్(స్వాధీనం) పై ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులతో వారు చర్చించారు. ముందుగా నాగోల్ నుంచి అంబర్ పేట వరకు నిర్మించిన హెచ్ఆర్డీసీఎల్ సర్వీస్ రోడ్డును వారు పరిశీలించారు. ఈ రోడ్డు నుంచి బస్సులు వెళ్లే అవకాశం ఉందా లేదా, ఇంకా రోడ్డును వెడల్పు చేయాలా అనే అంశాలను కూడా పరిశీలించారు. సర్వీస్ రోడ్డును ఇంకా కొద్దిగా వెడల్పుకు జరపాలని, రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లను పక్కకు జరపాలని అడిషనల్ కలెక్టర్ అధికారులకు సూచించారు. అలీకేఫ్ బ్రిడ్జి వద్ద ఇంకా ఎన్ని ప్రాపర్టీలు స్వాధీనం చేసుకోవాల్సి ఉందని ప్రాజెక్టు అధికారులను ఆయన అడిగారు. ఇప్పటికే 50 ప్రాపర్టీలకు నోటీసులు జారీ చేశామని, వాటన్నింటిని స్వాధీనం చేసుకోవాలని అధికారులు అడిషనల్ కలెక్టర్ కు చెప్పారు. అయితే ముసారాంబాగ్ వద్ద పౌండేషన్(ఫిల్లర్) వేసేందుకు ప్రధాన అడ్డంకిగా ఉన్న దోభీఘాట్ ల్యాండ్ అక్విజేషన్ పై చర్చించారు. మొదట దోభీఘాట్ ను స్వాధీనం చేసుకుంటే బ్రిడ్జి నిర్మాణం వేగంగా సాగుతుందని జీహెచ్ఎంసీ అధికారులు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. అందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ ఎంసీ ప్రాజెక్టు ఈఈ రోహిణి, డీఈ రేణుక, ఏఈఈ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## షరీఫ్ నగర్ తదితర ప్రాంతాలను బాలాపూర్ పిఎస్‌లో కలపండి

### రాచకొండ కమిషనర్ సుధీర్ బాబుకు విజ్ఞప్తి చేసిన నేతలు



**మహేశ్వరం, మే 28(నిఘా న్యూస్):** బాలాపూర్ పోలీసుస్టేషన్ కు కూత వేటు దూరం లో ఉన్న షరీఫ్ నగర్, వాది ఏ సనా, హయత్ కౌంటి, ఫకీర్ మల్లా, బస్తిలను బాలాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలో కలపాలంటూ బుధవారం రాచకొండ కమిషనర్ సుధీర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మొహమ్మద్ రియాజ్, సయ్యద్ ఆఫజల్ లు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ షరీఫ్ నగర్, వాది ఏ సనా, హయత్ కౌంటి, బస్తిలు బాలాపూర్ పోలీసుస్టేషన్ కు సమీపంలో ఉన్న అవి మీర్ పేట్ పోలీసుస్టేషన్ పరిధిలో ఉన్నాయని పోలీసుస్టేషన్ కు వెళ్లాలంటే పది కిలోమీటర్లు ఉందని, బాలాపూర్ పోలీసుస్టేషన్ అతి దగ్గరగా ఉందన్నారు. ఫకీర్ మల్లా బస్తి ఇరువై కిలోమీటర్లు దూరంలో ఉందని, కావున పై నాలుగు బస్తిలనుప్రజల సౌకర్యార్థం బాలాపూర్ పోలీసుస్టేషన్ పరిధిలోకి తెస్తే ప్రజలకు సమయం డబ్బు ఆదా అవుతుందని కోరగా, సంబంధిత అధికారులతో చర్చించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

## ఆపదలో ఉన్నవారిని ఆదరించి సాయం అందించాలి

### పెంతెకోస్తు మిషన్ సికింద్రాబాద్ సెంటర్ పాస్టర్ లూకా




**ఉప్పల్ మే 28 (నిఘా న్యూస్):** ది పెంతెకోస్తు మిషన్ చర్చి ఆధ్వర్యంలో ఉప్పల్ మున్సిపల్ గ్రౌండ్ లో జరుగుతున్న బైబిలు స్టడీస్ ప్రసంగంలో బుధవారం సాయంత్రం పాస్టర్ లూకా మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు భూలోకంలో నివసించిన సమయంలో గాయాలతో పడియున్న వ్యక్తిని ఆదరించి నట్లుగా, ప్రతి క్రైస్తవులు తమ పొరుగువారికి సహాయం చేసి మానవత్వాన్ని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా క్రైస్తవ బాల బాలికలు మహిమ సువార్త క్రైస్తవ భక్తి గీతములు పాడుతూ ప్రభువును స్తుతించారు. స్థానిక పాస్టర్లు విశ్వాసులు ప్రజలు పాల్గొన్నారు. గురువారం ఆఖరి రోజు అత్యధికంగా హాజరు కావాలని నిర్వాహకులు బ్రదర్ శ్యాం పాల్ కోరారు.

## గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**చింతూరు మే 28 (నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతూరు అడిషనల్ ఎస్పి పంకజ్ కుమార్ మీనా ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపారు. ఈ మేరకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల ను అప్రమత్తం చేశారు. ఈ మేరకు చింతూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. దుర్గా ప్రసాద్ గారి ఆధ్వర్యంలో చింతూరు బస్ స్టేషన్ లో తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానితులు ఇద్దరిని ఎస్ఐ రమేష్ పట్టుకున్నారు. చింతూరు బస్టాండ్ లో మంగళవారం రవాణా చేయడానికి సిద్ధంగా ఉన్న గంజాయితోపాటు, ఇద్దరు అనుమానిత వ్యక్తులను చింతూరు ఎస్ఐ రమేష్ సోదా చేసి ప్రశ్నించగా సంచుల్లో ఉన్న 30 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వారి వద్ద ఉన్న మొబైల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ గంజాయి లక్ష 50 వేల విలువ ఉంటుందని తెలిపారు. ఈ కేసులో చిత్తూరు జిల్లాకు చెందిన గుండ్ల ఘటం రవిచంద్రన్ విజయ్, కండిగ రాజశేఖర్ లను అరెస్ట్ చేశారు. చింతూరు ఎమ్మార్వో చిట్టిబాబు, వీఆర్ఓ సోడే సుబ్బారావు, సుజాత సమక్షంలో పంచనామా నిర్వహించారు. నిందితులపై యన్ డి పీసీ యాక్ట ప్రకారం కేసు నమోదు చేసి , అనంతరం నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గంజాయి కలిగి ఉండటం, ఉపయోగించటం, వ్యాపారం చేయటం, రవాణా చేయటం చట్టరీత్యా నేరమని, యువత గంజాయి జోలికి వెళ్ళవద్దని చింతూరు అడిషనల్ ఎస్ పి ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యుత్ సంస్కరణలతో ప్రజలకు మేలు

- మహానాడులో విద్యుత్ సంస్కరణలపై గొట్టిపాటి తీర్మానం

**కడప,మే28(నిఘా న్యూస్):** దేశంలో మొట్టమొదటి సారిగా విద్యుత్ సంస్కరణలు అమలు చేసింది సీఎం చంద్రబాబు అని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ అన్నారు. విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులపై మహానాడులో మంత్రి గొట్టిపాటి తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1998లో విద్యుత్ రంగ సంస్కరణలను ప్రవేశ పెట్టిన మొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ యే.. ఏపీను మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నేత కూడా చంద్రబాబేనని పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత విద్యుత్ వ్యవస్థను సర్వనాశనం చేశాడని ఆరోపించారు. తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదు.. కానీ, వైసీపీ హాయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని అన్నారు. అయితే, పారిశ్రామికవేత్తలను రాష్ట్రం నుంచి తరిమికొట్టిన చరిత్ర హీనుడు జగన్ మోహన్ రెడ్డి అని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించాడు. తన అనుయాయులను దోచిపెట్టి విద్యుత్ రంగంపై రూ. 1.29 లక్ష కోట్లు- భారం మోపిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి.. 17 మంది సీఎంలు రూ. 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా మార్చితే.. అందులో 15 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ఘనత చంద్రబాబుదే అన్నారు. ప్రధాన మంత్రి కార్యక్రమంలో పెట్టుబడిదారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చి ఆకట్టుకున్న ఒకే నాయకుడు చంద్రబాబు.. 72 గిగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా మా ప్రభుత్వం పని చేస్తుంది.

# వీధి కుక్కల దాడిలో 36 గొర్రెల మృత్యు వాత

### 20 గొర్రెలకు పైగా గాయాల పాలు బాధితుడి కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరాములు అందెల

**మహేశ్వరం, మే 28(నిఘా న్యూస్):** మహేశ్వరం మండలం డి.జి తాండ పరిధిలోని రైతు దాక్య నాయక్ కీ చెందిన 36 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడ్డాయి, 20పైగా గాయలపాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు డి.జి తాండకి వెళ్లి, దాక్య నాయక్ ని జరిగిన సంఘటనని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రైతుకు చెందిన గొర్రెలు పిచ్చి కుక్కల దాడిలో మృత్యువాత పడటం చాలా భాధాకరమైన సంఘటన అని అన్నారు. దాక్య నాయక్ కుటుంబం ఆత్మస్థైరం కోల్పోకుండా దైర్యం గా ఉండాలని కోరారు. ఈ విషయాన్నీ స్థానిక తహసీల్దార్ తో మాట్లాడుతూ దాక్య నాయక్ కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడదని వారి ప్రధాన జీవనదారం పైన దాడి జరిగిందని ప్రభుత్వం తరుపున అధికారులను పంపించి నివేదిక తెప్పించుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా ఐదు లక్షల ఎక్సగ్రెషియా వచ్చేవిధంగా కృషి చేయాలని కోరడం జరిగింది.. ఈ రోజు కుక్కల దాడిలో గొర్రెలు రేపటి నాడు చిన్న పిల్లపైన దాడి జరిగితే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బందితో వీధి కుక్కలను గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శ్రీరాములు దాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాదిష్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీరాములు యాదవ్, రఘువీర్, బిజెపి నాయకులు ముత్యం, హనుమంతు నాయక్, పంతు నాయక్, హరిలాల్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com